

# ఎల్లో సింగం
# YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 264 | పేజీలు 12 | వెల 4/- | సోమవారం 15 సెప్టెంబర్ 2025




# రికార్డు బ్రేకర్.. దేవాన్ష్!

- చదరంగంలో యువ ప్రతిభ నారా దేవాన్ష్ విశిష్ట ఘనత
- 175 క్లిష్ట పజిల్స్‌ను వేగంగా పరిష్కరించి వరల్డ్ రికార్డు
- లండన్ వెస్ట్ మినిస్టర్ హాల్‌లో అవార్డు స్వీకరణ
- తండ్రి నారా లోకేష్ సంబరాలు, గర్వంగా నిలిచిన కుటుంబం
- సీఎం చంద్రబాబు అందించిన ప్రోత్సాహం, అభినందనలు
- యువవిద్యార్థి పట్టుదలకి ప్రపంచ గుర్తింపు
- దేవాన్ష్ ఇప్పటికే రెండుసార్లు ప్రపంచ రికార్డులు సృష్టించాడు: లోకేష్
- ట్వీటర్ వేధికగా ఛాంపియన్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు

**అమరావతి, సెప్టెంబర్ 14(ఎల్లో సింగం):**

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తనయుడు, పదేళ్ల యువ చెస్ ప్రాడిజీ నారా దేవాన్ష్ చదరంగంలో అత్యంత క్లిష్టమైన 175 పజిల్స్‌ను వేగంగా పరిష్కరించడం ద్వారా ఫాస్టెస్ట్ చెక్ మేట్ సాల్వర్‌గా ప్రపంచ రికార్డ్ సాధించి 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు దక్కించుకున్నాడు. లండన్‌లోని వెస్ట్ మినిస్టర్ హాల్లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో "ఫాస్టెస్ట్ చెక్ మేట్ సాల్వర్-175 పజిల్స్" అవార్డును స్వీకరించాడు. కార్యక్రమానికి విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ హాజరై.. కొడుకు సాధించిన ఘతన చూసి మురిసిపోయారు.

ఈ ఘనతను సాధించేందుకు నారా దేవాన్ష్ గత ఏడాది చెక్ మేట్ మారథాన్‌లో లాస్లో పోల్గార్ ప్రసిద్ధ చెస్ సంకలనం '5334 ప్రాబ్లమ్స్ అండ్ గేమ్స్' పుస్తకంనుంచి తీసుకున్న 175 సంక్లిష్టమైన చెక్ మేట్ పజిల్స్‌ను వేగవంతంగా పరిష్కరించాడు. ఈ పజిల్స్ ఒకటి తర్వాత ఒకటి కష్టంగా మారుతూ వేగం, కచ్చితత్వం, ఆలోచనా నైపుణ్యాలను పరీక్షిస్తుంది. దేవాన్ష్ వీటన్నిటినీ అత్యంత తక్కువ సమయంలో పరిష్కరించడం ద్వారా రికార్డు సృష్టించారు. ప్రపంచ చెస్ రంగంలో అత్యుత్తమ యువ ప్రతిభావంతుల్లో ఒకరుగా దేవాన్ష్‌కు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించింది. ఈ విజయానికి దేవాన్ష్ అకుంఠిత శ్రమతోపాటు, తల్లి నారా బ్రాహ్మణి, తండ్రి నారా లోకేష్, కోచ్ కె రాజశేఖర్‌రెడ్డి ప్రోత్సాహం అందించారు.

### ఛాంపియన్‌కు అభినందనలు: సీఎం చంద్రబాబు



చదరంగంలో అత్యంత క్లిష్టమైన 175 పజిల్స్‌ను వేగంగా పరిష్కరించడం ద్వారా ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్‌గా ప్రపంచ రికార్డ్ సాధించాడు ముఖ్యమంత్రి చంద్రబాబు మనుమడు, మంత్రి నారా లోకేష్ కుమారుడు దేవాన్ష్. లండన్‌లోని వెస్ట్ మినిస్టర్ హాల్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరై "ఫాస్టెస్ట్ చెక్ మేట్ సాల్వర్-175 పజిల్స్" అవార్డ్ అందుకున్న సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీర్వాద అభినందనలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'లండన్‌లోని వెస్ట్ మినిస్టర్ హాల్‌లో 2025 వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు అందుకు న్నందుకు దేవాన్ష్‌కు అభినందనలు. పట్టుదలతో నెలల తరబడి సాధన, గురువుల మార్గదర్శకత్వం తర్వాత 175 పజిల్స్‌లో ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్‌గా అతను సాధించిన రికార్డుపట్ల గర్విస్తున్నాం. శుభాకాంక్షలు, ఛాంపియన్' అని పోస్టులో పేర్కొన్నారు.


### కృషికి నిజమైన బహుమతి: మంత్రి లోకేష్



ఈ విజయం గురించి మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ "ఈరోజు వెస్ట్‌మినిస్టర్ హాల్లో దేవాన్ష్ ఈ గౌరవాన్ని అందుకోవడం ప్రత్యేకమైంది. అతని ముందుచూపు, ఆలోచనాశక్తి, ఒత్తిడిలో ప్రదర్శించిన సమయస్ఫూర్తి, చిన్న వయస్సులోనే పూర్తిగా ఆటకు అంకితం కావడం వంటి విభిన్న శైలివల్ల ఈ విజయం సాధ్యమైంది. తండ్రిగా దేవాన్ష్ అవిశ్రాంత శ్రమని నేను దగ్గరగా చూశాను. ఈ గుర్తింపు అతని కృషికి నిజమైన బహుమతి. మేమంతా అతను సాధించిన ఈ ఘనతకు ఎంతో గర్వపడుతున్నాం" అని వ్యాఖ్యానించారు. దీంతోపాటు దేవాన్ష్ మరో రెండు ప్రపంచ రికార్డులను కూడా గతంలో సొంతం చేసుకున్నాడు. 7-డిస్క్ టవర్ ఆఫ్ హనోయ్‌ను కేవలం నిమిషం 43 సెకన్లలో పూర్తి చేయడం, 9 చెస్ బోర్డ్స్‌పై 32 పావులను సరైన పద్ధతి ద్వారా 5 నిమిషాల్లో అమర్చడంలో ప్రపంచ రికార్డులు సాధించాడు. ఇప్పుడు లండన్‌లో జరిగిన అవార్డ్స్ కార్యక్రమంలో ఆయనకు లభించిన గుర్తింపు ఆయన కుటుంబానికి, అలాగే ప్రపంచ చెస్‌రంగంలో భారత్ తరపున పెరుగుతున్న ఖ్యాతికి గర్వకారణంగా నిలిచింది.

# ఆక్వా రైతులకు అండగా చంద్రబాబు

- అమెరికా సుంకాలతో భారీ నష్టం
- ఎగుమతులపై రూ. 25,000 కోట్ల దెబ్బ
- జీఎస్టీ రాయితీ, రవాణా రైళ్లు, కేంద్ర సహాయం అవసరం
- ప్రత్యామ్నాయ మార్కెట్ల కోసం చొరవ
- ఆక్వా రైతులకు మారటోరియం కావాలి
- ఆర్థిక, వాణిజ్య, మత్స్యశాఖల మంత్రులకు వేర్వేరుగా లేఖలు రాసిన సీఎం చంద్రబాబు



"అమెరికా సుంకాల షాక్‌తో అతలాకుతలమైన ఆక్వా రంగాన్ని ఆదుకోండి! లక్షల మంది ఆక్వా రైతులపై పెనుదెబ్బగా మారిన ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు కేంద్రం తక్షణం జోక్యం చేయాలని సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులకు తీవ్రంగా విజ్ఞప్తి చేశారు. రూ.25,000 కోట్ల నష్టం, 50% ఎగుమతి ఆర్డర్ల రద్దు, భారీ జీఎస్టీ భారం - ఇవన్నీ ఆక్వా రంగాన్ని కుదేలు చేస్తున్నాయని ఆయన వివరించారు. దేశీయ వినియోగం పెంచేందుకు ప్రచార కార్యక్రమాలు, డెడికేటెడ్ రైళ్లు, కొత్త ఎగుమతి మార్కెట్లు, మినహాయింపులు వంటి కీలక నిర్ణయాలు తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు."

# తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్



- లక్ష మంది ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు
- ఈవీ చార్జింగ్, సోలార్ ఎనర్జీతో ఫ్యూచర్ డిజైన్
- కమర్షియల్ కాంప్లెక్స్, మల్టీ ప్లెక్స్‌లతో సమగ్ర ప్రణాళిక
- హెలిపాడ్, రోప్‌వే, డెడికేటెడ్ బస్ బేలు.. అన్నీ ఒకే చోట
- నమూనాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు

# రాష్ట్ర అభివృద్ధికి రూట్‌మ్యాప్

- నేడు, రేపు రోజుల పాటు కలెక్టర్ల కాన్ఫరెన్స్
- కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కి సిద్ధం రాష్ట్రం
- రేపటి నుంచి రెండు రోజుల పాటు సమీక్షలు
- వృద్ధిరేటు, పథకాలు, పౌరసేవలపై దృష్టి
- శాఖల వారీగా ప్రెజెంటేషన్లు - జిల్లాలపై ఫోకస్
- సీఎం చంద్రబాబు నుంచి స్పష్టమైన దిశానిర్దేశం

### ప్రతికూల వాతావరణంలో

# సీఎం పర్యటన రద్దు

**మహిళా సదస్సుకు హాజరు కాలేకపోయిన చంద్రబాబు**


**అమరావతి, సెప్టెంబర్ 14(ఎల్లో సింగం):**



ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతి పర్యటన రద్దయింది. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో.. ఆదివారం తిరుపతిలో ప్రారంభమైన జాతీయ మహిళా సాధికారత సదస్సుకు హాజరు కాలేకపోయినట్టు అధికారులు తెలిపారు. తిరుపతిలో జాతీయ మహిళా సాధికారత సదస్సుకు సీఎం హాజరుకావాల్సి ఉంది. అయితే అమరావతి- తిరుపతి మధ్య దట్టమైన మేఘాలు అలముకొని ఉండటంతో ఏవియేషన్ అధికారులు క్లియరెన్స్ ఇవ్వలేదు. దీంతో ముఖ్యమంత్రి పర్యటన చివరి క్షణంలో రద్దయినట్టు అధికారులు వెల్లడించారు.

# ఆక్వా రైతులకు చంద్రబాబు అండ

- అమెరికా సుంకాలతో భారీ నష్టం
- ఎగుమతులపై రూ. 25,000 కోట్ల దెబ్బ
- జీఎస్టీ రాయితీ, రవాణా రైళ్లు, కేంద్ర సహాయం అవసరం
- ప్రత్యామ్నాయ మార్కెట్ల కోసం చొరవ
- ఆక్వా రైతులకు మారటోరియం కావాలి
- ఆర్థిక, వాణిజ్య, మత్స్యశాఖల మంత్రులకు వేర్వేరుగా లేఖలు రాసిన సీఎం చంద్రబాబు




**అమరావతి, సెప్టెంబర్ 14(ఎల్లో సింగం):** ఆమెరికా సుంకాలతో ఇబ్బందిపడుతున్న ఆక్వా రైతాంగాన్ని ఆదుకోవాలని కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఆక్వా రైతులు నష్టపోకుండా కేంద్ర స్థాయిలో కొన్ని నిర్ణయాలు తీసుకోవాలని కోరుతూ చంద్రబాబు వివిధ కేంద్ర మంత్రులకు లేఖలు రాశారు. దేశీయంగానూ ఆక్వా ఉత్పత్తుల వినియోగం పెరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్, వాణిజ్య-పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, మత్స్య శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ కు సీఎం విడివిడిగా లేఖలు రాశారు. జీఎస్టీ, ఆర్థిక వెసులుబాట్లు వంటి అంశాలను పరిశీలించాలని కేంద్ర ఆర్థిక మంత్రికి, ఇతర దేశాలతో ఆక్వా విషయంలో ఒప్పందాలు కుదుర్చుకునేలా చూడాలని కేంద్ర వాణిజ్య-పరిశ్రమల శాఖ మంత్రికి, దేశీయ మార్కెట్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర మత్స్య శాఖ మంత్రికి లేఖలు రాశారు. రాష్ట్రంలో ఆక్వా రైతులు, ఆ రంగంపై ఆధారపడిన కుటుంబాలు తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయని సీఎం తన లేఖల్లో పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చంద్రబాబు కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. జాతీయ స్థాయిలో జరిగే రొయ్యల ఎగుమతుల్లో ఏపీ నుంచి 80 శాతం వాటా ఉందని.. సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో 34 శాతం వాటా ఏపీ కలిగి ఉందని సీఎం పేర్కొన్నారు. సుమారు రూ.21,246 కోట్ల విలువైన సముద్ర, మత్స్య ఉత్పత్తులు ఏపీ నుంచి ఎగుమతి అవుతున్నాయని సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఆక్వా రంగం మీద ఆధారపడి 2.5 లక్షల ఆక్వా రైతు కుటుంబాలు, 30 లక్షల మంది ఆక్వా అనుబంధ రంగాలపై ఆధారపడిన వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర మంత్రులకు రాసిన లేఖల్లో సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమెరికా విధించిన సుంకాలతో రొయ్యలు ఎగుమతులపై ఎక్కువగా ప్రభావం పడిందని ఆయన స్పష్టం చేశారు. దాదాపు రూ. 25 వేల కోట్ల మేర నష్టం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నట్టు సీఎం తన లేఖల్లో పేర్కొన్నారు. 50 శాతం మేర ఎగుమతుల ఆర్డర్లు రద్దు అయ్యాయయని లేఖలో వివరించారు. దాదాపు 2 వేల కంటైనర్లలో జరుగుతున్న ఎగుమతులపై రూ. 600 కోట్ల మేర సుంకాల భారం పడిందని తెలిపారు. ఆక్వా రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని.. ఆక్వా ఫీడ్ ఉత్పత్తిదారులతో జరిపిన చర్చల ఫలితంగా కేజీ ఆక్వా ఫీడ్ ఎమ్మార్పీపై రూ. 9 మేర తగ్గించ గలిగామన్నారు. సబ్సిడీతో ట్రాన్సఫార్మర్లు సరఫరా చేసేందుకు కూడా ఆలోచన కూడా చేస్తున్నామని సీఎం తన లేఖల్లో వివరించారు.

### ఆక్వా రుణ వడ్డీలపై మారటోరియం విధించండి

రాష్ట్రం ప్రభుత్వంతో పాటు కేంద్ర సాయం కూడా ఆక్వా రైతులను నిలబెట్టేందుకు అవసరమవుతుందని కేంద్ర మంత్రులకు రాసిన లేఖలో ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఎగుమతి దారులకు..ఆక్వా కంపెనీలకు బ్యాంకుల నుంచి ఆర్థిక సహాయం, వడ్డీ చెల్లింపులపై 240 రోజుల పాటు మారటోరియం విధించాలని కోరారు. వడ్డీ రాయితీ కల్పించడంతోపాటు... ఫ్రొజెన్ రొయ్యలపై ఉన్న 5% జీఎస్టీని తాత్కాలికంగా మినహాయించడం వంటి చర్యలు తీసుకోవాలని సీఎం లేఖల్లో కోరారు. ఈ చర్యలతో పాటు అమెరికా కాకుండా ఇతర దేశాలకు ఆక్వా మార్కెట్ ను విస్తరించే అంశంపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. యూరోపియన్ యూనియన్, సౌత్ కొరియా, సౌదీ, రష్యా దేశాల్లో ఆక్వా ఎగుమతులు పెరిగేలా ఆయా దేశాలతో ఫ్రీ ట్రేడ్ ఒప్పందాలు కుదుర్చుకునే అంశాలను పరిశీలించాలని లేఖల్లో ముఖ్యమంత్రి కోరారు. ఎగుమతి దారులకు మధ్యంతర ఆర్థిక సహాయం, ఎగుమతులపై విధించే సుంకాలు, పన్నుల ఉపశమనం పథకంపై మరింత స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యూరోపియన్ యూనియన్ దేశాలకు సీ-ఫుడ్ సరఫరా చేయడానికి తాము సిద్దంగా ఉన్నట్టు ఎగుమతిదారులు తనకు విజ్ఞప్తి చేశారని సీఎం చంద్రబాబు వివరించారు.

### ఆక్వా ఉత్పత్తుల రవాణాకు డెడికేటెడ్ రైళ్లు వేయండి

ఈ చర్యలతో పాటు దేశీయంగా ఆక్వా మార్కెట్ పెంచుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం రూ. 100 కోట్లతో కార్పస్ ఫండ్ కేటాయించాలని కోరారు. కోల్డ్ స్టోరేజీలు, హైజినిక్ ఫిష్, సీ-ఫుడ్ మార్కెట్ల ఏర్పాటు చేయాలని కోరారు. రైతుల నుంచి ఆక్వా ఉత్పత్తులను నేరుగా మార్కెట్లకు తరలించేలా ఆంధ్రప్రదేశ్ రొయ్యల ఉత్పత్తిదారుల సమన్వయ కమిటీని ఏర్పాటు చేసేందుకు సిద్దంగా ఉన్నామని చెప్పారు. అలాగే దేశంలోనూ సీ-ఫుడ్ వినియోగం పెంచేలా చర్యలు చేపట్టాలని సీఎం కోరారు. ఆక్వా ఉత్పత్తుల్లో మంచి ప్రొటీన్ ఉంటుందని.. ఇది మంచి బలవర్ధకరమైన ఆహారమనే విషయాన్ని అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీని కోసం ఎన్ఎఫ్డీబీ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో అవగాహన కుదుర్చుకోవాలని సూచించారు. జాతీయ సగటు ప్రకారం ఏడాదికి తలసరి వినియోగం 20-30 కిలోల చేపలను ఆహారంగా తీసుకోవాలని ప్రస్తుతం 12-13 కిలోలను మాత్రమే వినియోగిస్తున్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో సీ-ఫుడ్ ను ప్రోత్సహిస్తే ప్రజలకు ఆరోగ్య సమస్యలను తగ్గించడంతోపాటు... ఆక్వా రైతులకు అండగా నిలిచినట్టవుతుందని తెలిపారు. దక్షిణ భారత దేశం నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు ఆక్వా రవాణ కోసం డెడికెటేడ్ రైళ్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా మత్స్యకారులకు రూ.1 లక్ష వరకు వన్-టైమ్ టాప్-అప్ రుణాలు ఇవ్వాలని కోరారు. కొత్త మార్కెట్లలో పోటీతత్వాన్ని పెంచడానికి ఎఫ్ఐడీఎఫ్ ద్వారా ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, కోల్డ్ చైన్ సౌకర్యాలను అభివృద్ధి చేయాలని సీఎం కోరారు. ఐకార్-సీఐబీఏ, ఐకార్-ఎన్బీఎఫ్జీఆర్ వంటి సంస్థల ప్రాంతీయ కార్యాలయాలను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని సీఎం తన లేఖల్లో కేంద్ర మంత్రులను కోరారు.

## రాష్ట్ర అభివృద్ధికి రూట్‌మ్యాప్

### నేడు, రేపు రోజుల పాటు కలెక్టర్ల కాన్ఫరెన్స్

- వృద్ధిరేటు, పథకాలు, పౌరసేవలపై దృష్టి
- శాఖల వారీగా ప్రెజెంటేషన్లు - జిల్లాలపై ఫోకస్
- సీఎం చంద్రబాబు నుంచి స్పష్టమైన దిశానిర్దేశం

**అమరావతి, సెప్టెంబరు 14(ఎల్లో సింగం):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నేడు, రేపు 4వ కలెక్టర్ల కాన్ఫరెన్సు జరుగనుంది. సచివాలయం ఐదో బ్లాక్ లో ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సు ప్రారంభం కానుంది. పౌరసేవలు, పథకాల అమలుపై జిల్లాల వారీగా జవాబుదారీతనం ఉండేలా ఈ కాన్ఫరెన్సు నిర్వహించాలని సీఎం ఇప్పటికే ఆదేశించారు. ఆమేరకు అధికారులు కలెక్టర్ల కాన్ఫరెన్సులో సమీక్ష చేసేందుకు అంశాల వారీగా శాఖలను విభజించి ప్రజెంటేషన్లు రూపొందించారు. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో 15 తేదీన జీఎస్డీపీపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా ప్రాథమిక రంగం నుంచి వ్యవసాయం అనుబంధ రంగాలు, పరిశ్రమలు, సేవల రంగంలో భాగంగా పర్యాటకం, హౌసింగ్ తదితర శాఖల పురోగతి ఆయా జిల్లాల్లో ఎలా ఉందన్న అంశాన్ని కలెక్టర్ల నుంచి తెలుసుకోనున్నారు. రెండో అంశంగా సంక్షేమం, సూపర్ సిక్స్ పథకాలు, అన్నా క్యాంటీన్లు, పీ4 తదితర అంశాల అమలు ఎలా ఉందన్న దానిపై సమీక్ష జరుగనుంది. మూడో అంశంగా లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో భాగంగా రహదారులు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, సాగునీటి ప్రాజెక్టులు, ఇంధనం తదితర అంశాల పురోగతిపై వివరాలను తెలుసుకోనున్నారు. నాలుగో అంశంగా స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ, పంచాయితీరాజ్, మున్సిపల్ తదితర అంశాలపై ప్రజెంటేషన్ తో పాటు జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితి ఏమిటన్న దానిపై కలెక్టర్ల నుంచి సీఎం వివరాలు అడిగి తెలుసుకోనున్నారు. ఇక రెండో రోజు 16 తేదీన ఐదో అంశంగా మానవ వనరుల అభివృద్ధి, వైద్యారోగ్యం, విద్య, స్కిల్ డెవలప్మెంట్ పై ప్రజెంటేషన్ తో పాటు కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. ఆరో అంశంగా ఐటీ, క్వాంటం వ్యాలీ, ఆర్టీఐహెచ్, వాట్సప్ లో పౌరసేవలు, డేటా లేక్, ఏఐ తదితర అంశాలను చర్చించనున్నారు. ఏడో కేటగిరీలో ఆదాయార్జన శాఖలైన రెవెన్యూ, భూములు, స్టాంపులు రిజిస్ట్రేషన్, ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, అటవీ, ట్రాన్స్ పోర్టు, మున్సిపల్, పంచాయితీరాజ్ శాఖలపై జిల్లాల వారీగా వివరాలు తెలుసుకోనున్నారు. ఇక 8 వ అంశంగా రాష్ట్రంలో శాంతిభద్రతలపై ఎస్పీలు, జిల్లా కలెక్టర్లతో సమీక్షించి సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. అనంతరం ప్రభుత్వ విభాగాలు అందించే పౌర సేవలపై ప్రజల్లో సంతృప్త స్థాయిపైనా చర్చించనున్నారు.

## తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్



- లక్ష మంది ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు
- ఈవీ చార్జింగ్, సోలార్ ఎనర్జీతో ఫ్యూచర్ డిజైన్
- కమర్షియల్ కాంప్లెక్స్, మల్టీ ప్లెక్స్‌లతో సమగ్ర ప్రణాళిక
- హెలిపాడ్, రోప్‌వే, డెడికేటెడ్ బస్ బేలు.. అన్నీ ఒకే చోట
- నమూనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, సెప్టెంబర్ 14(ఎల్లో సింగం):** రోజురోజుకు పెరుగుతున్న యాత్రికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్ నిర్మించాలని, అన్ని సౌకర్యాలతో ఆకట్టుకునేలా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ లిమిటెడ్, ఏపీఎస్ఆర్టీసీ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... నూతనంగా నిర్మించే బస్ స్టేషన్‌లో సుమారు 150 బస్సులు ఒకేసారి నిలిపి ఉంచేలా బస్ బే ఉండాలని, హెలిపాడ్ సౌకర్యంతో పాటు, రోప్ వే, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, మాల్స్, మల్టీ ప్లెక్స్‌లతో డిజైన్లు రూపొందించాలని అధికారులకు సూచించారు. రెండు బస్ ఎంట్రీలు, ఎగ్జిట్ వేలు 2 ఏర్పాటు చేయాలని, సోలార్ రూఫ్ టాప్‌తో సొంత విద్యుత్ అవసరాలు తీర్చుకునేలా చూడాలన్నారు. మొత్తం 13 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించ తలపెట్టిన ఈ బస్ స్టేషన్ కనీసం లక్ష మంది నిత్యం రాకపోకలు సాగించేందుకు వీలుగా నిర్మాణం చేయాలన్నారు.

భవిష్యత్‌లో అన్నీ ఎలక్ట్రికల్ బస్సులే నడపనున్న నేపథ్యంలో ప్రతీ బస్సుకు చార్జింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. దీనికి సంబంధించి మొత్తం 5 మోడల్స్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. వాటిని మరింత అభివృద్ధి చేయాలన్నారు. దీనికోసం స్టేక్ హోల్డర్లతో సమావేశం నిర్వహించాలన్నారు. అలాగే రాష్ట్రంలో అన్ని బస్ స్టేషన్లు ఆధునీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచనలు చేశారు.

# నారీ శక్తి.. వికసిత్ భారత్‌కు మార్గదర్శి

- **తిరుపతిలో చారిత్రక మహిళా సాధికారత సదస్సు ప్రారంభం**
- **విద్య, స్వావలంబనతో మహిళల ముందడుగు**
- **2047 లక్ష్యం సాధనలో మహిళల పాత్ర కీలకం**
- **చట్టాలకే కాదు, దృక్పథానికి మార్పు అవసరం**
- **లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా**



**తిరుపతి, సెప్టెంబర్ 14(ఎల్లో సింగం):**
మహిళల ఆధ్వర్యంలోని అభివృద్ధి, బాలల సంక్షేమమే 2047 నాటికి వికసిత్ భారత్ దృష్టికోణానికి పునాది అని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా ఈ రోజు పార్లమెంట్, రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభల మహిళా సాధికారత కమిటీల చారిత్రక మొదటి జాతీయ సదస్సును తిరుపతిలో ప్రారంభించారు.

ఆదివారం స్థానిక రాహుల్ కన్వెన్షన్ సెంటర్ నందు ఈనెల 14, 15 తేదీలలో రెండు రోజుల పాటు జరగనున్న జాతీయ మహిళా సాదికారత సదస్సును జాతీయ గీతం, రాష్ట్ర గీతాలాపన అనంతరం పార్లమెంట రీ మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు డి.పురందేశ్వరి, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖా మాత్యులు పయ్యావుల కేశవ్, రాష్ట్ర మహిళా సంక్షేమ కమిటీ చైర్పర్సన్ గౌరు చరితారెడ్డి, ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవరలతో కలసి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

సభ ప్రారంభానికి ముందు సదస్సు ప్రాంగణానికి చేరుకున్న లోక్ సభ స్పీకర్‌కు రాజ్య సభ ఉపాధ్యక్షుడు రాజ్యసభ ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్, ఉప సభాపతి, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖా మాత్యులు, రాష్ట్ర మహిళా సంక్షేమ కమిటీ చైర్పర్సన్, ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ స్వాగతం పలికారు. తరువాత లోక్ సభ స్పీకర్ పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం తిరుపతి ఎం.పి. గురుమూర్తి, చిత్తూరు ఎం.పి దగ్గుమల్ల ప్రసాద్ రావు, చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి, పూతలపట్టు, సత్యవేడు, నగరి, వెంకటగిరి ఎమ్మెల్యేలు, తుడా చైర్మన్ లోక్ సభ స్పీకర్‌కు పుష్ప గుచ్ఛాలు అందించి, శాలువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ స్పీకర్ రాష్ట్ర హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనిత, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ మరియు చేనేత జౌలి శాఖల మంత్రి సవిత, రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ,గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిలను స్పీకర్‌కు పరిచయం చేశారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, నగరపాలక సంస్థ కమీషనర్ ఎన్.మౌర్య స్పీకర్‌కు పుష్పగుచ్ఛాలు అందించా రు. అనంతరం వివిధ రాష్ట్రాలకు చెందిన కమిటీ సభ్యుల తో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. తదనంతరం ఫోటో ఎక్జిబిషన్ ను ప్రారంభించి సభ్యులతో కలసి తిలకించారు.

జ్యోతి ప్రజ్వలన అనంతరం వేదికపై ఉన్న లోక్ సభ స్పీకర్, రాజ్య సభ చైర్మన్ తదితర ప్రముఖులకు శాసన సభ సబాపతి, ఉప సభాపతి లు శాలువాలు కప్పి, శ్రీవారి చిత్రపటాలను బహుకరించారు. లోక్ సభ సెక్రటేరియట్ ద్వారా ప్రచురించిన సదస్సుకు సంబంధించిన సావనీర్‌ను లోక్ సభ స్పీకర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా లోక్సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ.. భారతదేశం వికసిత్ భారత్‌గా మారాలంటే మహిళా సాధికారత, బాలల సంక్షేమమే పునాది కావాలని పేర్కొన్నారు. “మన కుమార్తెలు చదువుకొని స్వయం ఆధారితులైతేనే భారతదేశం సమగ్ర, అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది” అని స్పష్టంచేశారు. ఈ రెండు రోజుల సదస్సు “వికసిత్ భారత్ కోసం మహిళా ఆధ్వర్యం లోని అభివృద్ధి” అనే ప్రధాన అంశంతో జరుగుతోంద న్నారు. ఇందులో జెండర్ రెస్పాన్సివ్ బడ్జెటింగ్ (లింగానుసార అనుకూల బడ్జెట్), కొత్త సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేందుకు మహిళలకు సాధికారత అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగుతున్నాయన్నారు. మహిళల సాధికారత అనేది ఒకేసారి జరిగే కార్యాచరణ కాదని, నిరంతర ప్రక్రియన్నారు. గ్రామపంచాయతీ నుండి పార్లమెంట్ వరకు మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సూచించారు. “అమృత్ కాలంలో నారీ శక్తి దేశాన్ని సమగ్రత మరియు శక్తివంతమైన భవిష్యత్తు వైపు నడిపించే అప్రతిహత శక్తిగా రూపుదిద్దుకుంటోంది” అని అన్నారు. మహిళల సమానత్వం, నాయకత్వం, భాగస్వామ్యం - న్యాయం మాత్రమే కాకుండా, సమగ్ర, స్థిరమైన అభివృద్ధికి పునాది అని స్పష్టం చేశారు.





మహిళల కృషి, చారిత్రక నేపథ్యాన్ని వివరిస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం, ధైర్యం భారత సమాజాన్ని సమానత్వ దిశగా నడిపిందన్నారు. రాజ్యాంగ సభలో 15మంది మహిళలు పాల్గొని భారత రాజ్యాంగాన్ని లింగ సమానత్వానికి అనుగుణంగా రూపొందించారన్నారు. గార్గి, అనసూయ వంటి పండితులు, రాణి రుద్రమాదేవి, రాణి లక్ష్మీబాయి వంటి యోధులు, నేటి శాస్త్రం, క్రీడలు, సాంకేతికం, రాజకీయ రంగాలలోనూ మహిళల పాత్రను గర్వంగా గుర్తుచేశారు. నారీ శక్తి వందన్ అధినియమం (మహిళలకు శాసనసభలలో రిజర్వేషన్) చారిత్రక చట్టంగా పేర్కొన్నారు. సదస్సు ప్రాముఖ్యతను వివరిస్తూ పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల మహిళా సాధికారత కమిటీల ప్రతినిధులు, 20కి పైగా రాష్ట్రాల నుండి నాయకులు పాల్గొన్నారన్నారు. ఈ కమి టీలు అపార్టీ విధానంలో పని చేస్తూ, మహిళలు, పిల్లలు చివరి గ్రామం వరకూ లబ్ధి పొందేలా చట్టాలు, పథకాలు అమలు అయ్యేలా పర్యవేక్షిస్తాయని చెప్పారు.

సదస్సు ప్రారంభానికి ముందు ఓం బిర్లా తిరుమలలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తిరుపతి భూమి - భక్తి, త్యాగం, మహిళా కృషికి ప్రతీక - కాబట్టి మహిళలు, పిల్లలను భారత అభివృద్ధి పథంలో కేంద్ర స్థానంలో ఉంచడానికి ఇది సరైన ప్రదేశమని స్పీకర్ వ్యాఖ్యానించారు.

రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్ నారాయణ్ సింగ్ మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు నాయుడు టెక్నాలజీ హబ్‌లు, స్కిల్ డెవలప్‌మెంట్‌లో చేస్తున్న కృషి ప్రశంసనీయం అన్నారు . మహిళా స్వ శక్తీకరణ కోసం ప్రభుత్వ పథకాల ద్వారా సాధించిన పురోగతిని ఈ సందర్భంగా వివరించారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ కమిటీల చురుకైన సహకారాన్ని ఆయన అభినందించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు సేవలు ఆంధ్ర మట్టికి గౌరవం అని పేర్కొన్నారు. తిరుపతిలో జరిగిన ఈ సదస్సు మహిళా స్వ శక్తీకరణపై లోతైన చర్చలకు ముఖ్య వేదికగా నిలిచిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య సమరయోధులు, సాహితీవేత్తలు, ఆధ్యాత్మిక నాయకులకు ఈ సందర్భంగా ఆయన శ్రద్ధాంజలి ఘటించారు.

భారత రాజ్యాంగం మహిళల హక్కులకు బలమైన పునాదులు వేసిందని, బీహార్ రాష్ట్రం 50% మహిళా రిజర్వేషన్ అమలు చేసిందని, దేశంలో 41.50 లక్షల మహిళా ప్రజాప్రతినిధులు ఉన్నారన్నారు. రామ్ మనోహర్ లోహియా లైంగిక సమానత్వంపై దృక్పథాన్ని గుర్తుచేశారు. పార్లమెంటరీ కమిటీలు చట్ట మార్పులు, విధానాల సరళీకరణ, మౌలిక సదుపాయాల కల్పనలో కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. ప్రధాని మోదీ పథకాలు - జనధన్ యోజన, ఆవాస్ యోజన, నమో డ్రోన్ దీదీ - మహిళల ఆర్థిక స్వావలంబనలో మైలురాళ్లు అని వివరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని హైటెక్ సిటీ, శ్రీ సిటీ వంటివి మహిళలకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. చట్టాలు మారడం సరిపోదని, సామా జిక అవగాహన పెరగాలి అని స్పష్టం చేశారు. ఇందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎన్నిక దేశానికి ప్రేరణాత్మక ఉదాహరణ అని పేర్కొన్నారు. సదస్సు విజయవంతంగా నిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్, రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

భారత పార్లమెంట్ మహిళా సాధికారత కమిటీ చైర్ పర్సన్ పురందేశ్వరి మాట్లాడుతూ.. 2047 నాటికి వికసిత్ భారత్ యొక్క లక్ష్యాలను సాధించడంలో సమానత్వం, సమ్మిళితత్వం, సాధికారత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మహిళా నేతృత్వంలోని అభివృద్ధి భారతదేశ జాతీయ వ్యూహంలో ఒక ముఖ్యమైన అంశమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ పేర్కొన్నారన్నారు. విద్య, పారిశ్రామికత, ఆరోగ్యం, డిజిటల్ అక్షరాస్యత ద్వారా మహిళలను ప్రోత్సహించడా నికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని , బేటీ బచావో, బేటీ పఢావో, స్టాండప్ ఇండియా, మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన వంటి పథకాల అమలు ద్వారా మహిళలు ఆర్థికంగా అభి వృద్ధి చెందుతున్నారని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో రాణి లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు వంటి మహిళల పాత్రను , మహిళలకు ఉన్న సామర్థ్యంను వివరించారు.

ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకుంటోందని, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను పరిష్కరించడానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కృషి చేస్తోందని తెలిపారు. అదేవిధంగా విద్య, డిజిటల్ రంగం, ఉద్యోగ అవకాశాలు, నాయకత్వ స్థానాల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహ హింస చట్టం, లైంగిక వేధింపుల నిరోధక చట్టం వంటి చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. 1997లో మహిళా సాధికారత కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కమిటీ మహిళలకు సంబంధించిన అనేక సమస్యలపై 87 నివేదికలను సమర్పించిందని తెలిపారు. కమిటీ తన సిఫార్సుల ద్వారా విధానపరమైన మార్పులకు దోహదపడిందని పేర్కొన్నారు. నేడు జరుగుతున్న ఈ సమావేశం మహిళా సాధికారత కమిటీల చైర్ పర్సన్లను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా అనుభవాలను పంచుకోవడానికి, ఉత్తమ విధానాలను మార్పిడి చేసుకోవడానికి, సవాళ్లను పరిష్కరించడానికి సూచనలు చేయడానికి ఒక వేదికగా ఈ సదస్సు అవకాశం కల్పిస్తుందని తెలిపారు. మహాత్మా గాంధీజీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాటలను గుర్తు చేస్తూ స్త్రీలకు సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర శాసన వ్యవహారాల శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఈ సదస్సు మహిళలకు సురక్షితత, విద్య, నైపుణ్యాలు, అభివృద్ధిలో సమాన భాగస్వామ్యాన్ని కల్పించే దిశగా చట్టసభ్యులందరినీ ఏకం చేస్తుందని తెలిపారు. ఇది వికసిత్ భారత్-2047, స్వర్ణ ఆంధ్ర-2047 లక్ష్యాల వైపు ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా చట్టసభ్యులు ఒకచోట చేరి మహిళా శక్తీకరణపై చర్చించడం కేవలం సామాజిక న్యాయం మాత్రమే కాకుండా అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి పునాది అవుతుందని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం వికసిత్ భారత్-2047 లక్ష్యాన్ని మన ముందుకు ఉంచిందని, స్వాతంత్ర్యం శతాబ్దోత్సవానికి బలమైన, సమగ్రత కలిగిన అభివృద్ధి చెందిన దేశంగా నిలవాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. ఈ దిశలో మహిళా స్వ శక్తీకరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని, బేటీ బచావో-బేటీ పడావో, మిషన్ శక్తి, వన్ స్టాప్ సెంటర్స్, మహిళా హెల్ప్‌లైన్, వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్, పనిస్థల సురక్షిత పథకాలు వంటి పథకాల ద్వారా మహిళలకు భద్రత, గౌరవం, అభివృద్ధి అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు.

స్వర్ణ ఆంధ్ర-2047 సాధనలో సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి, నాయకత్వం ముఖ్యమని, సంక్షేమం, శక్తీకరణ కలిసిన రోడ్‌మ్యాప్‌తో రాష్ట్రం ముందుకు వెళ్తోందని తెలిపారు. రాష్ట్రంలోని సూపర్ సిక్స్ ఫ్లాగ్‌షిప్ పథకాలలో భాగంగా తల్లికి వందనం, దీపం-2, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి పథకాలతో పాటు పెన్షన్లు, ప్రసూతి సాయం, రైతు కేంద్రిత ప్రయోజనాలు మహిళలకు మేలు చేస్తోందని తెలిపారు. స్వర్ణ ఆంధ్ర-2047 ద్వారా మహిళలకు ఆరోగ్యం, పోషణ, భద్రత, సామాజిక రక్షణతో పాటు నైపుణ్యాధారిత విద్య, యూనివర్సల్ స్కూల్ చేరిక, డిజిటల్ క్లాస్‌రూమ్స్, స్కిల్ హబ్‌లు, టెక్నాలజీ ఆధారిత వైద్యం, ప్రసూతి ఆరోగ్యం, అనీమియా తగ్గింపు వంటి పథకాలు అమలవుతున్నాయని తద్వారా ప్రతి అమ్మాయి చదువు, ప్రతి మహిళ భద్రత, ప్రతి తల్లి ఆరోగ్యం, ప్రతి పారిశ్రామికవేత్తకు మార్కెట్, రుణాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రపంచంలో వేగంగా మారుతున్న AI, బయోటెక్నాలజీ, డిజిటల్ ఎకానమీలో మహిళలు వెనుకబడకూడదని, అందుకే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిజిటల్ లిటరసీ, ఙుజువీ విద్య, క్వాంటం కంప్యూటింగ్ వంటి కొత్త నైపుణ్యాలలో పెట్టుబడులు పెడుతోందని వివరించారు. అయితే నిజమైన స్వ శక్తీకరణ పథకాల ద్వారానే కాదు, మనసులోని ఖచ్చితమైన మార్పు ద్వారానే ఇది సాధ్యమని, మహిళలను లబ్ధిదారులుగా కాకుండా సహభాగస్వాములుగా, నాయకులుగా చూడాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సదస్సు పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల జ్ఞానాన్ని

తరువాయి 4లో..

# నారీ శక్తి.. వికసిత్ భారత్‌కు మార్గదర్శి

3వ పేజీ తరువాయి..



జ్ఞానాన్ని కలిపే అపూర్వ అవకాశమని, తిరుపతిలో జరుగుతున్న చర్చలు స్పష్టమైన చర్యలకు దారి తీస్తాయని మంత్రి నమ్మకం వ్యక్తం చేశారు. భారతదేశంలోని ప్రతి మహిళ సురక్షితంగా, విద్యావంతులుగా, నైపుణ్యం కలిగి, శక్తివంతంగా ఉంటే వికసిత్ భారత్-2047, స్వర్ణ ఆంధ్ర-2047 లక్ష్యాలు తప్పక సాధ్యమవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. చివరగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ప్రజల తరపున సదస్సుకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. మహిళా సాధికారత కోసం సమాన అవకాశాలు, సురక్షిత సమాజం, గౌరవమైన జీవితం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారం, పార్లమెంట్ మహిళా సాధికారత కమిటీ చైర్‌పర్సన్ దగ్గుపాటి పురందేశ్వరి, రాష్ట్ర కమిటీ చైర్మన్ చరిత రెడ్డి, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు తదితరులకు అభినందనలు తెలిపారు. మహిళా సాధికారత జాతీయ సమావేశం తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో జరగడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మహిళలు సమాజ అభివృద్ధి కోసం తీర్మానాలు చేసి, ముందుకు నడిపించే శక్తిగా మారాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరంలో, రాజ్యాంగ నిర్మాణంలో మహిళల కీలక పాత్రను గుర్తు చేస్తూ... దుర్గాబాయి దేశముఖ్ సేవలు, రాజ్యాంగ కర్తగా చేసిన కృషిని స్మరించారు.

స్వర్గీయ నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తిలో సగం భాగం ఇచ్చే చట్టం చేశారన్నారు. ఉద్యోగాల్లో, చదువుల్లో రిజర్వేషన్లు కల్పించారని, ప్రతిభా భారతిని స్పీకర్‌గా నియమించడం ఒక చారిత్రాత్మక నిర్ణయమన్నారు. తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్థాపించారన్నారు. చంద్రబాబు నాయుడు స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళా ఉపాధి, రాజకీయాల్లో ప్రాతినిధ్యం పెంచారని అభినందించారు. శాసనసభ సమావేశాలు కనీసం 60రోజులు నిర్వహించాలన్నారు. అసెంబ్లీ సభ్యులు సభలోనే ప్రజా సమస్యలు చర్చించాలి, బయట మాట్లాడకుండా లోపల పరిష్కార మార్గాలు చెప్పాలన్నారు. మహిళల సంక్షేమానికి సంబంధించిన నిర్ణయాలు నిర్ణీత సమయానికి, ఫలితాలు అందించేలా అమలు కావాలన్నారు. ఈసారి తమ ప్రభుత్వంలో మూడు మహిళలకు మంత్రిపదవులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రిని అభినందించారు. మహిళా సాధికారత సదస్సును ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించినందుకు లోక్‌సభ స్పీకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్ర మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమం మరియు సాధికారత కమిటీ చైర్ పర్సన్ చరితా రెడ్డి స్వాగతోపన్యాసం చేస్తూ ఈ సదస్సు దేశవ్యాప్తంగా మహిళా సాధికారత విధానాలు, కార్యక్రమాల గురించి తెలుసుకోవడానికి, అనుభవాలు పంచుకోవడానికి, సవాళ్లపై చర్చించడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందన్నారు. మహిళలు, చిన్నారులు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమం కోసం కమిటీ చేస్తున్న కృషిని తెలియజేస్తూ, మరింత మెరుగైన విధానాల అమలుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కమిటీ 1993 డిసెంబర్ 29న ఏర్పాటు కాబడి మహిళలు, చిన్నారుల సంక్షేమం, హక్కులు, రక్షణ, సాధికారతపై దృష్టి పెట్టిందన్నారు. మహిళలకు సురక్షిత వాతావరణం, విస్తృత అవకాశాలు, నాణ్యమైన విద్య, ఆరోగ్య సేవలు, దివ్యాంగులకు గౌరవం, సమాన అవకాశాలు, వయోవృద్ధులకు భద్రత కల్పించడం కమిటీ లక్ష్యాలన్నారు. విధానాల రూపకల్పన, సవరణలు, కొత్త కార్యక్రమాల అమలుపై సిఫార్సులను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. రాష్ట్రాలుగా విభజింపబడినప్పటికీ, మహిళలు, పిల్లల రక్షణ, దివ్యాంగుల సాధికారత, వయోవృద్ధుల భద్రత కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. సమగ్ర విధానాలను ప్రోత్సహించి, తగిన వనరులు కేటాయించి, వ్యవస్థలను బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా సాధికారతకు పెద్ద పీట వేయడం, "డెవలప్మెంట్ నీడ్స్ ఉమెన్" అనే నినాదంతో పరిపాలన చేస్తున్నారని ప్రసంశించారు.

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణం రాజు సభకు హాజరైన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్ర స్థాయి మహిళా సాధికారత కమిటీలను పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీతో కలిపి, పవిత్రక్షేత్రమైన తిరుపతిలో ఈ సమావేశం నిర్వహించడం ఒక చారిత్రాత్మకమైన గట్టం అన్నారు. లోకసభ స్పీకర్ ఓం బిర్లా ఆలోచన వల్లే ఈ విధమైన అద్భుతమైన కార్యక్రమం సాధ్యమైందని, ఈ పవిత్ర భూమి, దేవీ పద్మావతి అమ్మవారికి, శ్రీ వెంకటేశ్వరస్వామి ఇచ్చిన ప్రాధాన్యానికి ప్రసిద్ధి చెందినదన్నారు. అంతేకాకుండా, మన మహానీయ నాయకుడు ఎన్టీ రామారావు, ఇక్కడే పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం ఈ కార్యక్రమానికి మరింత విశిష్టతను తెచ్చిందన్నారు. లోకసభ స్పీకర్ బిర్లాజీ ప్రేరణాత్మక ప్రసంగానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు.

రాజ్యసభ ఉపాధ్యక్షులు హరివంశ్‌జీ సాన్నిధ్యం కూడా ఈ సభకు మరింత గౌరవాన్ని తెచ్చిందన్నారు. పురందేశ్వరి అనుభవం, సేవలు, ఎన్టీఆర్ కుమార్తెగా ఆమెకు ఉన్న ప్రత్యేకత, ఈ సభకు మరింత వెలుగును తెచ్చాయన్నారు. ఈ రోజు మన రాష్ట్రానికి చెందిన అనేక మంది మంత్రులు, సహచరులు ఇక్కడ పాల్గొనడం, నిజంగా ఒక చారిత్రక ఘట్టం అని కొనియాడారు. ముఖ్యంగా మన రాష్ట్రంలో మహిళలకు సమాన హక్కులు, ప్రాతినిధ్యం కల్పించడంలో మన ముఖ్యమంత్రి కృషి గురించి హరివంశ్‌జీ విశేషంగా ప్రస్తావించడం చాలా గర్వకారణమన్నారు.

మహిళలకు 33% రిజర్వేషన్ ఒక మైలురాయని, కానీ భవిష్యత్తులో రిజర్వేషన్ల అవసరం లేకుండా, మహిళలు 50% కంటే ఎక్కువ ప్రాతినిధ్యం పొందే రోజు రావాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఉదయం ఆలయంలో మనందరితో పాటు ఉన్న సుధా నారాయణమూర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఆమె సాన్నిధ్యం ఈ సభకు గొప్ప గౌరవం తెచ్చి0దన్నారు. చివరిగా ఈ సమావేశం కోసం, ఈ ఉదయం స్వామివారి దర్శన ఏర్పాట్ల కోసం వారు అద్భుతమైన ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ , కమిషనర్ , టిటిడి చైర్మన్ , ఈఓ, అదనపు ఈఓ వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. మద్యాహ్న భోజన విరామ సమయంలో శాసనసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ జిల్లా కలెక్టర్‌తో కలసి భోజన ఏర్పాట్లను పరిశీలించి సదస్సుకు హాజరైన వారితో ముచ్చటించారు.

ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల డెలిగేట్లు, గూడూరు, సూళ్ళురుపేట, జి.డి. నెల్లూరు, రాప్తాడు, ఆళ్లగడ్డ, కడప జిల్లాల ఎమ్మెల్యేలు, యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర మీడియా కొ ఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, జిల్లా అధికారులు, రాష్ట్ర శాసన వ్యవస్థకు సంబందించిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబరు 1న వాహనమిత్ర

**- సెప్టెంబర్ 17 నుంచి దరఖాస్తుల స్వీకరణ**
**- గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా అప్లికేషన్లు**
**- లైసెన్స్, రిజిస్ట్రేషన్, అర్హత ప్రమాణాలు తప్పనిసరి**
**- తుది జాబితా.. సెప్టెంబర్ 24**
**- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అక్టోబర్ 1న ఆర్థిక సహాయం**

అమరావతి, సెప్టెంబర్ 14(ఎల్లో సింగం)

ఆటో డ్రైవర్ల జీవనోపాధికి భరోసాగా నిలుస్తున్న వాహనమిత్ర పథకం మరోసారి అందుబాటులోకి వస్తోంది. అర్హులైన డ్రైవర్లకు ప్రత్యక్షంగా ఆర్థిక సహాయాన్ని అందించేందుకు అక్టోబర్ 1న లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కొత్త దరఖాస్తుల స్వీకరణను సెప్టెంబర్ 17న ప్రారంభించి 19న ముగించనున్నారు. అర్హత ప్రమాణాల ప్రకారం డ్రైవింగ్ లైసెన్సు, వాహన రిజిస్ట్రేషన్ వంటి వివరాలు తప్పనిసరి అవుతాయి. పేదరిక రేఖకు లోబడి ఉన్న డ్రైవర్లు మాత్రమే లబ్ధిదారులుగా పరిగణించబడి, ఖచ్చితంగా పరిశీలించిన అనంతరం సెప్టెంబర్ 24న తుది జాబితా విడుదల చేయనున్నారు.



**అర్హత ప్రమాణాలు:**

దరఖాస్తుదారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిజిస్టర్ అయిన వాహనం కలిగి ఉండాలి.
చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సు ఉండాలి.
మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ యజమానులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి.
ఆటో రిక్షా యజమానులకు తాత్కాలికంగా మినహాయింపు ఉంది, కానీ నెలలోపు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాల్సి ఉంటుంది.
దరఖాస్తుదారులు పేదరిక రేఖకు దిగువన ఉండాలి లేదా బీపీఎల్ రేషన్ కార్డు కలిగి ఉండాలి.
దరఖాస్తుదారు లేదా కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగులు లేదా పెన్షనర్లు అయితే అనర్హులు. పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలకు మినహాయింపు వర్తిస్తుంది.
నెలవారీ విద్యుత్ వినియోగం 300 యూనిట్లకు మించకూడదు. గత 12 నెలల సగటు ఆధారంగా లెక్కిస్తారు.
వాహనంపై పెండింగ్ టాక్స్‌లు లేదా చలాన్లు ఉండకూడదు.
వ్యవసాయ భూమి పరిమితి: మాగాణి అయితే 3 ఎకరాలు, మెట్ట అయితే 10 ఎకరాలు, లేదా రెండు కలిపి గరిష్టంగా 10 ఎకరాల లోపు ఉండాలి.
పట్టణ ప్రాంతాల్లో 1,000 చదరపు అడుగుల కంటే ఎక్కువ నివాస/వాణిజ్య నిర్మాణం ఉండకూడదు.

**దరఖాస్తుల స్వీకరణ:**

ఈ నెల 17 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుంది.
సెప్టెంబర్ 19 వరకు కొత్త దరఖాస్తులకు అవకాశం ఉంటుంది.
సెప్టెంబర్ 22 నాటికి క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేస్తారు.
సెప్టెంబర్ 24 నాటికి తుది జాబితా సిద్ధం చేయబడుతుంది.
అక్టోబర్ 1న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక సహాయాన్ని జమ చేస్తారు.

ఈ పథకానికి సంబంధించి గత సంవత్సరం లబ్ధిదారుల వివరాలను కూడా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పునఃసమీక్షించనున్నారు. దరఖాస్తు ప్రక్రియను వేగవంతం చేయడానికి జీఎస్‌డబ్ల్యూఎస్ విభాగం ప్రత్యేక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ను ఈ నెల 17 నాటికి సిద్ధం చేస్తుంది.

# మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట





రంపచోడవరం(ఎల్లోసింగంప్రతినిధి): మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం పెద్ద పీటం వేస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే,రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం. శిరీషదేవి విజయ్ భాస్కర్ పేర్కొన్నారు. తిరుపతి రాహుల్ కన్వేన్షన్ హాల్ లో ఆదివారం జాతీయ పార్లమెంటరీ మరియు శాసనసభ కమిటీల మహిళా సాధికారతమొదటిసమావేశం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు రోజుల పాటూ నిర్వహించనున్న సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారిత కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కి తోడ్పాటు అందించే విధంగా ముందుకు సాగుతుందన్నారు. స్త్రీలు అన్ని రంగాల్లో పురుష సమాజానికి సమానంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఆ దిశా ముందుకు సాగే విధంగా అన్ని అవకాశాల్లో ప్రత్యేక వెసలుబాటు కల్పిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి చెంది%శీ%దన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ మహిళల సాధికారిత కోసం కూడా ప్రభుత్వం ప్రత్యేకదృష్టిసారించాలన్నారు.కార్యక్రమంల లో రాష్ట్ర గిరిజన మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి జి. సంధ్యారాణి, హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ, మహిళా ఎమ్మెల్యేలు తోయక జగదేశ్వరి, భూమా అఖిలప్రియ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించాం

**- కార్మికుల అండతో పోరాటాలు చేసి ఎన్నో హక్కులు సాధించిన చరిత్ర ఏఐటియుసి ది.**
**- సమస్యల పరిష్కారం లో యాజమాన్యం మొండికేస్తే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె కు పిలుపు నిస్తాం.**
**- ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.వీరస్వామి స్పష్టీకరణ.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
సింగరేణి లో యాజమాన్యం నిర్వహించిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో గుర్తింపు సంఘం ఏఐటియుసి తో ఒప్పుకున్న కార్మికుల సమస్యలపై ఇంత వరకు వాటి అమలు కోసం సర్క్యులర్ లు జారీ చేయలేదని, వాటిని పరిష్కరించేంత వరకు స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో పాల్గొనబోమని శుక్రవారం ది.12.09.2025 న హైదరాబాద్ లో యాజమాన్యం ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ మరియు సెంట్రల్ ఆర్గనైసింగ్ కార్యదర్శి జి. వీరస్వామి పేర్కొన్నారు. నేడు శేషగిరి భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల కు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యం కు లేఖలు రాయడం జరిగిందని, వాటి పై ఇప్పటి వరకు రెండు సార్లు డైరెక్టర్ పా స్థాయి, ఒక సారి సి అండ్ ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు జరిగాయని అందులో కొన్ని సమస్యల్ని అంగీకరించిన యాజమాన్యం ఇంత వరకు సర్క్యులర్ లు జారీ చేయలేదని ఆయన పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం కాలేదని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై పనిగట్టుకొని అనవసరపు విమర్శలు చేస్తూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. ముఖ్యంగా సర్కారు సంఘం ఐఎన్టీయుసి సమస్యలు పరిష్కారం కాకుండా యాజమాన్యాన్ని, అధికారుల ను బెదిరిస్తూ అడ్డుకుంటూ ఏఐటియుసి ని బద్నాం చేస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా యాజమాన్యం పై ఐఎన్టీయుసి నాయకులు ఒత్తిడి చేయడం వల్ల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన విమర్శించారు. ముఖ్యంగా సింగరేణి లో కొత్త గనులు రావడం కోసం, స్వంత ఇంటి పథకం అమలు కోసం, మారుపేర్ల విజిలెన్స్ కేసులతో పాటు తదతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఏఐటియుసి పై కొన్ని కార్మిక సంఘాలు కార్మికుల కు తప్పుడు సంకేతాలు ఇచ్చి ఆందోళన కు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. సింగరేణి లో ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా కార్మికుల అండతో పోరాటాలు ఉద్యమాలు చేసి హక్కులు సాధించే దమ్ము, ధైర్యం ఒక్క ఏఐటియుసి కి ఉందని ఆయన పేర్కొన్నారు. వెంటనే మొత్తం లాభాల్ని ప్రకటించి వాటిపై కార్మికులకు 35% లాభాల వాటా చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే అన్ని కార్మిక సంఘాల ను కలుపుకొని ఏఐటియుసి సమ్మె కు పిలుపునిస్తుందని వారు అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు కొత్తగూడెం కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ ఎస్వీ రమణమూర్తి, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ గట్టయ్య, కొత్తగూడెం కార్పొరేట్ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సామల రాము, వైస్ ప్రెసిడెంట్ కే డబ్ల్యూ క్రిస్టఫర్, ఆఫీస్ బేరర్స్ నాగయ్య, ఎస్.కె హ్యూమయుమ్, సందేబోయిన శీను, బండారి మల్లయ్య , యూనియన్ పిట్ సెక్రటరీస్ అనంతలక్ష్మి, జె.రమేష్, రామ్ శంకర్ ,నరేష్ ,రాజేశ్వరరావు, వేమన చారి ,సత్యనారాయణ, బ్రహ్మచారి, నరసింహ , శ్యామ్ కుమార్, పల్నాటి ప్రశాంత్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వానికి నివేదించాలి

### ఎమ్మెల్యే బేబినాయన కు వినతి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- సుదీర్ఘ కాలంగా ఉపాధ్యాయుల సమ స్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం ఉదాసీనత చూపిస్తున్నదని సమస్యల ను ప్రభుత్వానికి నివేదించి రానున్న శాసనసభ సమావేశాల్లో చర్చకు పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల ని ఏపీటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె రాజు కోరారు. ఏపీటీఎఫ్ నిర్వహిస్తు న్న నిరసన వారంలో భాగంగా ఆదివా రం బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు సి హెచ్ జె ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే బేబినాయన కు ఎమ్మె ల్యే ఛాంబర్ లో ఆదివారం రాత్రి డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పెండింగు లో ఉన్న 4 డీఏ లను, సీపీఎస్ ను రద్దు చేసి మెమో నెంబర్ 57 ను తక్షణం అమలు చేయాలని,12 పీఆర్సీ నియామకం, ఐ అర్ ప్రకటన చే యాలని చెల్లించవలసిన అన్ని బకా యిలను చెలించాలని, ఈ హెచ్ ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచాలన్న తదితర డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని అందజేస్తూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి లోకి తీసుకువెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమం లో జి సిహెచ్ జి శర్మ, నాగురు రమేష్, యు.మన్మధరావు,ఏ అప్పారావు, ఏ చెంచు నాయుడు, అర్ ఎన్ రాజు తది తరలు పాల్గొన్నారు...

## కోడిపందాలు నిర్వహించే 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు




కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం: ఎల్లో సింగం న్యూస్
కుందేరు గ్రామం ఊరిచివర కొంతమంది వ్యక్తులు కోళ్లకు కత్తులు కట్టి కోడిపందాలు వేయుచుండగా కంకిపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ డి సందీప్, డి. శ్రీను తాతచార్యులు , ఉయ్యూరు రూరల్ %ంఱ% సురేష్ వారి సిబ్బందితో కలిసి కోడిపందాలు నిర్వహించే 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 10,300/- నగదు, రెండు కోడిపుంజులు, రెండు కోడి కత్తులు మరియు 11 బైక్ లు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి వారిపై చర్యలు నిమిత్తం కేసు నమోదు చేసినారు.

## ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా!మొండితోక బ్రదర్స్

### దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు

నందిగామ ఎల్లో సింగం
మీ అధినాయకుడు లాగా మీరు కూడా దోసుకోవడం తప్ప ఈ నందిగామ కు మీరు చేసింది ఏమిటో ప్రజలందరకు తెలుసు కదా! అందుకే మిమ్ములను పాతాళానికి తొక్కేరు 100 పడకల ఆసుపత్రి గురించి మాట్లాడే అర్హత మీకు ఎక్కడిది!? ఉత్తితి జి ఓ లు తీసుకొచ్చి ప్రజలను మభ్య పెట్టి ఓట్లు దండుకోవాలని చూసారు మీరు శాంక్షన్ చేస్తే ఎందుకు కట్టలేక పోయారు? ఒక ముంపు ప్రాంతం లో కనీసం ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్చేయకుండా కాగితాల మీదాచూపెడితే సరిపోయిందా,మీ పనికిరాని జి ఓ లను తుంగలో తొక్కి నందగామపేద ప్రజలకు ఎంతో అవసరమైన హాస్పిటల్ ని ఏర్పాటు చేయటానికి,మీ అవినీతిని అరాచకాలను దోపిడీకి ఎదురొడ్డి పోరాడిన ధీరవనిత దమ్ము ధైర్యం ఉన్న మా నాయకురాలు అతితక్కువ కాలం లో 86 జి ఓ తీసుకొచ్చి ఈ రోజు శంకుస్థాపన చేయడం మీరు జీర్ణించుకోలేకపోతున్నారు!కేంద్రీ యవిశ్వవిద్యాలయం తీసుకొచ్చాం అంటున్నారుఎక్కడ కనబడుటలేదే శిలపాలకాల కే మీరు పరిమితం, మీ అధినాయకుడు 17 మెడికల్ కాలేజీలు కట్టింది ఎంతనిజమో మీరు నందగామ లో 100 పడకల హాస్పిటల్ కేంద్రీయ విశ్వవిద్యాలం అంతనిజం? ప్రజలు నవ్వుకొంటున్నారు ఎందుకీ ఉత్తర ప్రగల్భాలు !సెంటు భూమి అనాసాగరం వాగులో ఇచ్చినారు ఏ ఒక్కరైనా అక్కడ ఉండగలరా ఎకరానికి 23 లక్షల రూపాయలు ప్రభుత్వంనికి చూపెట్టి రైతులకు 18 లక్షలు ఇచ్చి మిగతా మొత్తం నొక్కింది నిజం కదా! ఇసుక గ్రావెల్ మద్యం దోపిడీ నందిగామ ప్రజలందరు తెలుసుకొని 10 అడుగుల గోతి తీసి పాతిపెట్టారు ఇంకా మీకు బుద్ధి రాలేదు



ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోండి మీ అవినీతి మీద బహిరంగ చర్చ కు రావాలి మీకు దమ్ముంటే మిస్టర్ మొండితోక వసూల్ బ్రదర్స్ !

# కూటమి ప్రభుత్వం రాక... అభివృద్ధికి చేయూత

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- రూ. 10 లక్షలతో 37వ డివిజన్ 2వ వీధి సిసి రోడ్డు నిర్మాణం పనులకు శ్రీకారం

రాజమహేంద్రవరం :ఎల్లో సింగం

గత వైకాపా పాలనలో అన్ని విధాలుగా సర్వనాశనమైన రాష్ట్రం కూటమి ప్రభుత్వం రాకతో అభివృద్ధి పరంగా పరుగులు తీస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. స్థానిక 37వ డివిజన్ 2వ వీధిలో సిసి రోడ్డు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గత పాలకుల హయాంలో నగరంలో ఎక్కడా కూడా సరైన విధానంలో అభివృద్ధి పనులు జరగలేదన్నారు. చేసిన పనులు కూడా ఏదో మొక్కుబడిగా ప్రధాన రహదారుల్లో మాత్రమే చేసి డివైడర్లు ఏర్పాటు చేసి రోడ్లను ఇరుకుమయం చేయడం జరిగిందని విమర్శించారు. తాను శాసన సభ్యుడిగా ఎన్నికై కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. రాజమహేంద్రవరం సిటీ పరిధిలోని 42 డివిజన్లలో శిథిలమైన ప్రధాన రహదారులతో పాటు వాటికి ప్రధాన రహదారులతో పాటు వాటికి ఆనుకుని ఉన్న రోడ్లను సీసీ రోడ్లుగా మార్చడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయడం జరుగుతోందన్నారు. ఈ విధంగా నగరంలో రూ. 250 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా కొన్నింటికీ ప్రారంభోత్సవాలు చేయగా, మరికొన్ని పనులుశరవేగంగా జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం వర్షాలు ఉన్న నేపథ్యంలో కొన్ని పనులకు అతరాయం జరుగుతోందన్నారు. వర్షాలు పూర్తిగా తగ్గిన తరువాత నగరంలోని ప్రతి రహదారిలో ఉన్న ప్రతి చిన్న గుంతను పూడ్చి గుంతలు లేని నగరంగా తీర్చిదిద్దుతామని, ఈ మేరకు ఇటీవల నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంతో సమీక్ష సమావేశం నిర్వహించగా ఆ మేరకు ఇంజనీరింగ్ విభాగం ప్రణాళికలు సిద్ధం



చేస్తోందన్నారు. త్వరలోనే గుంతలు లేని నగరాన్ని మనమంతా చూస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంకొల్లు లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

### ప్రజాసేవలో ముందుంటున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు





ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రజా సేవకుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారని మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు పేర్కొన్నారు. ఆదివారం ఇంకొల్లు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నోవా అగ్రి గ్రూప్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విశేష స్పందన పొందింది.మొత్తం 637 మంది హాజరు కాగా, 248 మందిని శస్త్రచికిత్సకు రిఫర్ చేశారు.బీపీ, షుగర్, రక్తపరీక్షలతో పాటు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు శిబిరం కొనసాగింది.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రత్యేక షామియానాలు, మహిళలకు%-%పురుషులకు వేర్వేరు కౌంటర్లు, మంచినీటి సౌకర్యం, భోజన ఏర్పాట్లు కల్పించారు. ఉదయం 8 గంటలకే ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పర్చూరు నియోజకవర్గంలో ఎవ్వరూ కంటి సమస్యలతో బాధపడకూడదనే సంకల్పంతో, ప్రతి నెల నిరంతరం ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తూ, ప్రజల ఆరోగ్యం కోసం ఎమ్మెల్యే ఏలూరి చేస్తున్న సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని నాయకులు పేర్కొన్నారు.

## తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ పాలకమండలి ప్రమాణస్వీకారం

తిరుపతి సెప్టెంబర్ 14 (ఎల్లో సింగం)

తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారం ఆదివారం ఉదయం సంప్రదాయబద్దంగా జరిగింది. అమ్మవారిని దర్శించుకున్న పాలకమండలి సభ్యులు అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రమాణం చేశారు. దేవాదాయ శాఖ చట్టం 1987 ప్రకారం అధికారులు సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేశారు. 11 మంది సభ్యులతో పాటు ఎక్స్ అఫిషియో సభ్యులు పూజారి మురళీ స్వామి సహా ప్రతి ఒక్కరూ ప్రమాణ స్వీకారం చేశారు. ఛైర్మన్ ఎక్స్ అఫిషియో సభ్యులు పూజారి మురళీ స్వామి సహా ప్రతి ఒక్కరూ ప్రమాణ స్వీకారం చేశారు. ఛైర్మనమహేష్ యాదవ్ నేతృత్వంలో మంచి ముహర్తం కావడంతో ఉదయం 8 గంటల నుంచి 8.20 గంటల మధ్య సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅథిగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరైయ్యారు. అలాగే శ్యాప్ ఛైర్మన్ రవి నాయుడు, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, టిడిపి క్లస్టర్ ఇన్చార్జ్ పులుగోరు మురళీ, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి తదితరలు పాల్గొన్నారు.



## దొండపాటి విజయ్ కుమార్ ని ఘనంగా సత్కరించిన సబ్జపాడు తెదేపా నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన వివిధ కార్పొరేషన్ కమీటి లలో మైలవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ గారి ఆశీస్సులతో లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ డెవెలప్మెంటల్ కార్పొరేషన్ కి సంబంధించి ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం నుంచి టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొండపాటి విజయ్ కుమార్ గారు డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా మైలవరం మండలం కీర్తిరాయునిగూడెం వారి నివాసం నందు బండారు సుదర్శనం ఆధ్వర్యంలో సబ్జపాడు తెదేపా నాయకులు దొండపాటి విజయ్ కుమార్ ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.



## మండలాల్లో పర్యటించి యూరియా స్థితిగతులపై ఆరా

### కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం, ఎల్లో సింగం

జిల్లాలో యూరియా సరఫరా నిరంతరం కొనసాగుతుందని రైతుల అవసరాన్ని బట్టి యూరియా పంపిణీ చేస్తామని ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ గుడ్లవల్లేరు, నందివాడ మండలాల్లో పర్యటించి యూరియా స్థితిగతులపై ఆరా తీశారు.తొలుత గుడ్లవల్లేరు మండల కేంద్రమైన గుడ్లవల్లేరు లో మన గ్రోమోర్ కేంద్రం కోరమాండల్ ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి యూరియా నిల్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు.యూరియా డిమాండ్ ఎలా ఉంది, తగ్గిందా అని కలెక్టర్ అడుగగా కేంద్రం నిర్వాహకులు డిమాండ్ కాస్త తగ్గిందని, ప్రస్తుతం 258 బస్తాల యూరియా నిల్వ ఉందని, రైతులు రెండు డోసుల యూరియా వాడకం పూర్తి చేశారని, మూడో డోసు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఇంకా యూరియా కావాల్సి ఉందన్నారు. యూరియా వాడకం మరో 10 రోజుల్లో అవసరం ఉందన్నారు.వీఆర్వో మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికి తిరిగి యూరియా అందుబాటులో ఉందని, ఎలాంటి ఇబ్బంది లేదని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అవగాహన కల్పించామన్నారు. ఇంకా 15 టన్నుల యూరియా అవసరం ఉందని, సరఫరా చేస్తే జాగ్రత్తగా పంపిణీ చేస్తామన్నారు.అక్కడే కొందరు రైతులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ కౌలు రైతులు కాంప్లెక్స్ ఎరువులతో పాటు యూరియా కలుపుకొని వాడుతున్నారని దీంతో 3 కట్టల యూరియా అవసరం ఉంటుందని, యూరియా దొరుకుతుందో దొరకదు అనే ఆందోళనతో రైతులు ఉన్నారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ యూరియా సరఫరా నిరంతరం కొనసాగుతుందని, జిల్లాకు మరలా యూరియా వస్తుందన, రైతులకు కావలసినంత పంపిణీ చేస్తామని ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ నందివాడ మండలం పుట్టగుంట గ్రామ రైతులతో ముఖాముఖి మాట్లాడారు.కొందరు రైతులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ కౌలు రైతులు కాంప్లెక్స్ ఎరువులతో పాటు యూరియా కలుపుకొని వాడుతున్నారని దీంతో 3 కట్టల యూరియా అవసరం ఉంటుందని, యూరియా దొరుకుతుందో దొరకదు అనే ఆందోళనతో రైతులు ఉన్నారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ యూరియా సరఫరా నిరంతరం కొనసాగుతుందని, జిల్లాకు మరలా యూరియా వస్తుందన, రైతులకు కావలసినంత పంపిణీ చేస్తామని ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ నందివాడ మండలం పుట్టగుంట గ్రామ రైతులతో ముఖాముఖి మాట్లాడారు.యూరియా అవసరాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తాము కొందరము రెండవ డోసు యూరియా వేసుకున్నామని, మరికొందరు మూడో డోసు కూడా యూరియా వేసుకున్నామన్నారు. యూరియాకు సంబంధించి రెండవ డోసు యూరియా వేసుకున్నామని, మరికొందరు మూడో డోసు కూడా యూరియా వేసుకున్నామన్నారు. యూరియాకు సంబంధించి ఎలాంటి సమస్య లేదని వారు జిల్లా కలెక్టర్ కు వివరించారు.జిల్లా కలెక్టర్ స్వయంగా వచ్చి యూరియా సమస్యలను అడిగి తెలుసుకోవడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# వెంకటేశ్వర స్వామి ఆస్తులను పరిరక్షిస్తూ.. ఆదాయం పెంచేలా చర్యలు

**- ఆస్తులపై ఆందోళన చెందాల్సిన అవసరమే లేదు**
**- దసరా, విజయవాడ ఉత్సవ్ కోసం మాత్రమే వినియోగం**
**-భవిష్యత్తులోనూ ఆలయానికి ఆదాయం వచ్చేలా ప్రణాళికలు**
**-స్వామివారి సమక్షంలోనే ఒప్పందం చేసుకోవడం హర్షణీయమన్న మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం, ఎల్లో సింగం
మచిలీపట్నంగొడుగుపేటలోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి గొల్లపూడిలో ఉన్న ఆస్తులను పరిరక్షించడంతో పాటుగా, ఆలయానికి ఆదాయం సమకూర్చేలా ప్రణాళికలు రచిస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు మచిలీపట్నం గొడుగుపేటలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విజయవాడ ఉత్సవ్ కమిటీ ప్రతినిదులు అందించిన రూ.45 లక్షల చెక్కును స్వామి వారి పాదాల వద్ద ఉంచారు. స్వామివారి ఆస్తుల్ని వినియోగించుకుంటున్నందుకు గానూ ఈ మేరకు చెల్లిస్తున్నామంటూ తెలిపారు.మచిలీపట్నంలోని గొడుగుపేట శ్రీ భూనీలా సమేత వేంకటేవ్వరస్వామి విజయవాడ సమీపంలోని గొల్లపూడిలో ఉన్న 40 ఎకరాల భూమి అన్యాక్రాంతం చేస్తున్నారంటూ వస్తున్న వార్తలను మంత్రి కొల్లు రవీంద్ర ఖండించారు. దశాబ్దాలుగా బూముల ద్వారా ఆదాయం లేకుండా పోయిందన్నారు. దసరా సెలవులను పురస్కరించుకుని వైబ్రేంట్ విజయవాడ సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ ఉత్సవాల ఎగ్జిబిషన్ నిర్వహణకు అవసరమైన స్థలాన్ని వారు వినియోగించుకోవడానికి అనుమతి కోరారు. దసరా ఉత్సవాలతో పాటుగా, విజయవాడ ఉత్సవాల నిర్వహణ కోసం 56 రోజులకు రూ.45 లక్షలు చెల్లించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే సమయంలో రైతులకు రూ.15 లక్షలు చెల్లించడం హర్షణీయం. ఈ మేరకు కలెక్టర్ ఆధ్వర్యంలో ఒప్పందం చేసుకున్నాం. 56 రోజుల అనంతరం భూముల్ని ప్రభుత్వానికి స్వాదీనం చేసేలా ఒప్పందం చేసుకున్నాం. అవసరం మేరకు కోటి వ్యయంతో చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించాం. 7 ఎకరాలకు సంబంధించి కోర్టులో ఉన్న వివాదాలను కూడా వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఆ దేవదేవుడి భూములను పరిరక్షించడం మా తక్షణ కర్తవ్యం. అందుకోసం అవసరమైతే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, సదరు భూమి ద్వారా ఆలయానికి ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకుంటాం. 99 సంవత్సరాలకు లీజుకు ఇచ్చామనే వాదన పూర్తిగా అవాస్తవం. భూముల ద్వారా ఆలయానికి ఆదాయం సమకూర్చడం, తద్వారా ఆలయాన్ని మరింతగా అభివృద్ధి బాటలో నడిపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. తెలుగువారి సంస్కృతి, కళలను ప్రజలందరికీ అందించే లక్ష్యంతో విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నాం.సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా విజయవాడను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నాం. దసరా ఉత్సవాలు అంటే అందరికీ మైసూర్ గుర్తొస్తుంది.. అదే విధంగా విజయవాడలో నిర్వహించాలనుకుంటున్నాం. దేవాలయ స్థలం విషయంలో అపోహలు నెలకొనడం బాధాకరం. ఆలయ కమిటీ సభ్యులందరితో చర్చించిన తర్వాతే ఆలయానికి ఆదాయం కల్పించే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆలయ భూముల్ని వినియోగించుకుంటున్నందుకు ఆలయానికి రూ.45 లక్షలు, రైతులకు రూ.15 లక్షలు చెల్లించాం. 54 రోజుల పాటు మాత్రమే వినియోగించుకునేలా ఆలయ కమిటీతో ఒప్పందం చేసుకున్నాం. వెంకటేశ్వర స్వామి వారి ఆస్తుల పరిరక్షణకు చిత్తశుద్ధితో పని చేస్తాం. ఈ ఆదాయంతో గొడుగుపేట వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మరింత అభివృద్ధి చెందాలి. కృష్ణా జిల్లా ప్రజలు, నాయకులు ఆదాయంతో గొడుగుపేట వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మరింత అభివృద్ధి



చెందాలి. కృష్ణా జిల్లా ప్రజలు, నాయకులు విజయవాడ ఉత్సవ్‌ను విజయవంతం చేయాలి. బీచ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేసినట్లుగా.. విజయవాడ ఉత్సవ్ నిర్వహిద్దాం. వేసవి సెలవుల్లో బందరులో బీచ్ ఫెస్టివల్.. దసరా సెలవుల్లో విజయవాడ ఫెస్టివల్ నిర్వహిద్దాం. దేవాలయ అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని మాటిస్తున్నా. విజయవాడ ఉత్సవ్ విజయవంతానికి ఆ దేవ దేవుడి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని ఎంపీ శివనాథ్ పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం మాట్లాడుతూ.. మచిలీపట్నంలో జరిగిన మసులా బీచ్ ఫెస్టివల్ స్ఫూర్తితో విజయవాడలో దసరా సందర్భంగా ఉత్సవాల నిర్వహిస్తున్నాం. సొసైటీ ఫర్ వైబ్రేంట్ విజయవాడ అనే సంస్థ ఆధ్వర్యంలోనిర్వహించాలని నిర్ణయించాం. పున్నమి ఘాట్, గొల్లపూడిలో విజయవాడ ఎక్స్ పో, బందరు రోడ్డులో టూరిజం కార్నివాల్, ప్రకాశం బ్యారేజీపై అంతర్జాతీయ స్థాయి ఫైర్ వర్క్స్ నిర్వహిస్తాం. గొల్లపూడిలోని స్వామివారి భూమిలో అనేక రకాలైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ సూచనలతో గ్లోబల్ విలేజ్ ఏర్పాటు చేస్తున్నాం. జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చేలా ప్రణాళికలు రచించాం. జిల్లా రెండుగా విడిపోయినా.. ప్రజలంతా ఎప్పటికీ ఒక్కటే అనే భావనతో ఉన్నాం. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆలయ అభివృద్ధికి సహకరించేలా ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉంది. దేవాలయ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని పట్టాభిరాం పేర్కొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు కూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శృంగవరపుకోట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అభిమానులు**

ఇందుకూరిఎల్లో సింగం
స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి జన్మదిన వేడుకలు బొడ్డవర గ్రామం ఆయన నివాసంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో శృంగవరపుకోట నియోజకవర్గంలో ఐదు మండలాల నుంచి అభిమానులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శు భాకాంక్షలు తెలియజేశారు.అభిమానులు ఏర్పాటు చేసిన భారీ బర్త్డే కేకును ఎమ్మెల్సీ రఘురాజు కట్ చేశారు. జిందాల్ భూముల నిర్వాసితులు రఘురాజును కలిసి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా జిందాల్ భూముల నిర్వాసితులను ప క్షాన్న నిలబడి ఆయన ఇచ్చిన మాట నిలబెట్టుకుని పోరాటాలలో ఎల్లప్పుడూ ముందుండి అలుపెరగని కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు నివాసం వద్ద



భారీ సంఖ్యలో మందుగుండు కోలాటాలుతో అభిమానులు తాకిడి ఉత్సాద భరితంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో అభిమానుల డ్యాన్సులతో ఈ వేడుకలు విశేషంగా జరిగాయని అభినందించారు.

# పశ్చిమలో డయేరియాపై ప్రజలకు అవగాహన ర్యాలీ

విజయవాడ, ఎల్లో సింగం
ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో పశ్చిమ లోని 56 వ డివిజన్, 34 వ డివిజన్ పరిధిలోపాత రాజరాజేశ్వరి పేట, జేపీ అపార్ట్మెంట్స్ , అల్లు అప్పలనాయుడు నగర్, సాయిబాబా గుడి సెంటర్, కేదారేశ్వరపేట, ఖుద్దూస్ నగర్, తదితర ప్రాంతాల్లో ఆదివారం డయేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్డీఏ కూటమినేతలు, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది, సుజనామిత్ర కోఆర్డినేటర్లతో కలిసి ఆయా డివిజన్ల పరిధిలో పర్యటిస్తూ డయేరియాపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాచి వడపోసిన నీటిని మాత్రమే త్రాగవలెనని మరియు భోజనం చేసేముందు చేతులను శుభ్రంగా కడుగు కోవాలని వ్యక్తిగత శు



భ్రత పాటిస్తూ ఇంటిదగ్గర ప్రదేశములను పరిశుభ్రముగా ఉంచుకొనవలెనని సూచించారు. అపరిశుభ్ర వాతావరణంలో ఉన్న, రోడ్ల పక్కన తినుబండారాలను తినకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డయేరియా లక్షణాలు కొనసాగితే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని కోరారు. మరో ప్రక్కన 22 డివిజన్ల లోని సుజనా మిత్రా కోఆర్డినేటర్లు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ డయేరియాపై అవగాహన కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు దనేకుల వెంకట సుబ్బారావు, నున్న కృష్ణ, రౌతు వాసు, రుద్రపాటి వెంకటేష్, ఆకుల శంకర్, అడ్డూరి కొండలరావు, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు బీ లక్ష్మీ ప్రసన్న, పీ జయంత్, దొడ్ల రాజా, సప్పా శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, దుర్గారెడ్డి, అయ్యప్ప ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది చింతా సృజన్ (బాబీ) తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ హైజీన్ కిట్లు..



**- ప్రత్యేక కరపత్రాలతో డయేరియాపై అవగాహన కల్పిస్తున్నాం**
**-క్షేత్రస్థాయిలోనే ప్రత్యేక అధికారుల నేతృత్వంలో బృందాలు**
**-ట్రాకింగ్, ట్రీట్‌మెంట్ విషయంలో అప్రమత్తంగా ఉన్నాం**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ, ఎల్లో సింగం
రాజరాజేశ్వరి పేటలో డయేరియాను కట్టడి చేసే చర్యల్లో భాగంగా పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే ఇంటింటికీ మినరల్ వాటర్ సరఫరా చేస్తుండగా, ప్రతి ఇంటికీ హైజీన్ కిట్లు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. 11 వార్డు సచివాలయాలు, పరిసర ప్రాంతాల్లో ప్రజలకు సబ్బులు, హ్యాండ్ వాష్, పినాయిల్‌తో పాటు పది చొప్పున ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక కరపత్రాలతో డయేరియాపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. వైద్య శిబిరంలో, ఆసుపత్రిలోనూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నటు తెలిపారు.పరిసర ప్రాంతాల్లో ప్రజలకు సబ్బులు, హ్యాండ్ వాష్, పినాయిల్‌తో పాటు పది చొప్పున ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక కరపత్రాలతో డయేరియాపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. వైద్య శిబిరంలో, ఆసుపత్రిలోనూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నటు తెలిపారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అయితే జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అధికారులు, సిబ్బంది చేస్తున్న సూచనలను ప్రజలు తప్పకుండా పాటించాలన్నారు. ఎవరికైనా రోగ లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా అధికారులు, సిబ్బంది సహాయంతో వెంటనే చికిత్స తీసుకోవాలని సూచించారు. కేసుల ట్రాకింగ్, ట్రీట్మెంట్ విషయంలో ప్రత్యేక ప్రణాళికతో వ్యవహరిస్తున్నామని తెలిపారు.కేసుల ట్రాకింగ్, ట్రీట్మెంట్ విషయంలో ప్రత్యేక ప్రణాళికతో వ్యవహరిస్తున్నామని తెలిపారు. విజయవాడ అర్బన్ పరిధిలోనూ ఎక్కడా డయేరియా వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఏ సహాయం కావాలన్నా, సమాచారం కావాలన్నా కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ (91549 70454) నంబరుకు కాల్ చేయవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# బ్రహ్మోత్సవ ఏర్పాట్లను టిటిడి చైర్మన్, ఈఓ తనిఖీ

తిరుమల,(ఎల్లో సింగం)
టిటిడి ట్రస్ట్ బోర్డు చైర్మన్ బిఆర్ నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ తో కలిసి అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి మరియు సివిఎస్ఓ మురళీకృష్ణ ఆదివారం సాయంత్రం తిరుమలలోని నాలుగు మాడ వీధులను పరిశీలించారు. తరువాత మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ చైర్మన్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 02 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నందున, మెగా మతపరమైన ఉత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించడానికి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం యాత్రికుల కోసం వాహన సేవలు మరియు ఇతర బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆచారాలను ప్రత్యక్ష ప్రసారం చేయడానికి 30 కి పైగా ఎల్ఇడి స్క్రీన్‌లను ఏర్పాటు చేయడంతో పాటు విస్తృతమైన లైటింగ్ మరియు పూల అలంకరణలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. ముందుగా టీటీడీ చైర్మన్, ఉన్నతాధికారులు వివిధ విభాగాల అధిపతులతో ఉన్నతాధికారులు వివిధ విభాగాల కలిసి తూర్పు, దక్షిణ, పశ్చిమ, ఉత్తర మాడ వీధులను పరిశీలించి భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన గ్యాలరీలు, హారతి పాయింట్లు, టాయిలెట్లు, మొబైల్ టాయిలెట్లు, ఇంకా అనేక ఇతర గ్యాలరీలలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. చీఫ్ఇంజనీర్సత్యనారాయణ, ఈఈ సుబ్రమణ్యం, వీజీఓలు రామ్‌కుమార్, సురేంద్ర, డిప్యూటీ ఈఓలు లోకనాథం,రాజేంద్ర కుమార్, సోమన్నారాయణ మరియు ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.



# అక్రమ రంగురాళ్ల త్రవ్వకాలు నిరోధించాలి

**- రెవెన్యూ అధికారులు అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి..**
**-"మా ఊళ్లో మా రాజ్యం అమలు జరగాలి...లిజిల్లా అధ్యక్షులు తీగల బాబురావు డిమాండ్.**

రంపచోడవరం( ఎల్లో సింగం ప్రతినిధి):
అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలో ఉన్న అడ్డతీగల మండలం దుప్పుల పాలెం మల్లవరం మామిళ్ళ గ్రామాలకు అనుకుని ఉన్న తపసి కొండ ఫారెస్ట్ లో గత కొన్ని వారాలుగా వివిధ రంగురాళ్ల క్వారీలలో గొడ్డలి క్వారీలో యాదేచ్ఛగా అక్రమ రంగురాళ్ల త్రవ్వకాలు జరుగుతున్నాయని బయట ప్రాంతాలకు చెందిన గిరిజనేతర బడా దళారులతో కలిసి స్థానిక గిరిజనేతర దళారులు ఈ అక్రమ రంగురాళ్ల త్రవ్వకాలు చేయిస్తున్నారని ఫారెస్ట్ అధికారులు అక్రమ రంగురాళ్ల త్రవ్వకాలు నిరోధించాలని "ఆదివాసీ సంక్షేమ పరిషత్" (274/16) జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు అన్నారు .మల్లవరం మామిళ్ళ ఫారెస్ట్ సరిహద్దులలో ఉన్న తిరుపతమ్మ క్వారీని విజిట్ చేయగా ముమ్మరంగా అక్రమ రంగురాళ్ల త్రవ్వకాలు జరుగుతున్నాయని అర్థమైందని, ఈ అక్రమ రంగురాళ్ల తవ్వకాల కొరకు ముఠాల మధ్య ఘర్షణలు కూడా జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని ఈ విషయంలో రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి అక్రమ త్రవ్వకాలు జరిపిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. మా ఊళ్లో మా రాజ్యం అమలు జరగాలంటే ప్రభుత్వంలో ఉన్న అన్ని డిపార్ట్మెంట్లు సక్రమంగా పనిచేయాలని గిరిజనేతరుల పెత్తనాలు తగ్గాలని వారి వలన ఏజెన్సీ ప్రాంతమంతా సర్వనాశనం అవుతుందని గిరిజనేతరులు చేస్తున్న చట్టా వ్యతిరేక కార్యకలాపాలపై కేసులు నమోదు చేయాలని ఆయన అధికారులను కోరారు.




# దళిత జర్నలిస్టు ఫోరం 10వ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయంలో దళిత జర్నలిస్టు ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ ఆధ్వర్యంలో 10 వ రాష్ట్ర మహాసభ పోస్టర్ ను జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పాషా మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్న జర్నలిస్టులకు మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో సెప్టెంబర్ 19 నిర్వహిస్తున్న పదవ మహాసభ విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కూడా సమయ అనుకూలతను బట్టి హాజరవుతారని వారు అన్నారు. ఏదైతే దళిత జర్నలిస్టు ఫోరం డిమాండ్స్ ఉన్నాయో అవన్నీ ఆలోచించి నెరవేర్చాలని అన్నారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్టులందరికి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు పోరం వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రత్నకుమార్ వార్త తరంగాలు స్టాఫ్ రిపోర్టర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రొక్కాల నవీన్ కాకతీయ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏబీ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ కంచు శ్రీనివాస్ అశ్వరావుపేట ఆర్సి ఇన్చార్జ్ గాండీవం బుల్ల శ్రీనివాస్ సిపిఐ పాల్వంచ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటం ప్రజాఉద్యమాలకు స్ఫూర్తి

**-సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో మహోన్నతమైన ప్రజా పోరాటం**
**-విలీనదినోత్సవాన్నిఅధికారికంగా నిర్వహించాలి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటం ప్రజాఉద్యమాలకు స్ఫూర్తి అని, ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని స్వతంత్ర భారత దేశంలో అనేక ప్రజా, కార్మిక పోరాటాలు జరిగాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణా సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని 17వ వార్డు న్యూ గొల్లగూడెంలో జరిగిన సద్దస్సుకు అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. జమీందారీ, దోపిడీ, అన్యాయాలపై పేద రైతులు, కూలీలు ఏకమై పోరాడిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటమని ఇలాంటి మహత్తర పోరాటాన్ని కేంద్రంలోని మోడీ సర్కార్హైజాక్ చేసే ప్రయత్నాలు చేస్తోందని, ఈ పోరాటంలో బీజీపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్ వంట సంస్థల పాత్ర శూన్యమని అన్నారు. ప్రజా,కార్మిక హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం నేడు జరుగుతున్న పోరాటాలకు తెలంగాణ సాయుధ పోరాటం మార్గదర్శకమని, నాటి సాయుధ పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్ తరాలకు చైతన్యం కలిగించటం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల బాధ్యతని అన్నారు. ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిన సాయుధ పోరాటాన్ని విలీన దినోత్సవంగా ఎందుకు జరపలేకపోతున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పోరాట చరిత్రని తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పోరాట చరిత్రని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, అమరవీరుల స్మారక కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ, సాయుధ పోరాట నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలిచేవిధంగా వివిధ ప్రభుత్వ పథకాలకు నామకరణం చేయాలని అయన డిమాండ్ చేశారు. సదస్సులో సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్, మాజీ కౌన్సిలర్ కళ్యాణి, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, సర్వేష్, పురుషోత్తం, దుర్గ, అమన్, పుష్పలత, అస్మత్, ముక్తార్, మల్లయ్య, పి రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా సిపిఎం పార్టీ పూర్వ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి

నందిగామ ఎల్లో సింగం
కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని సిపిఎంఎన్టీఆర్ సెక్రటేరియట్ సభ్యులు కోట కళ్యాణ్ అన్నారుఉమా కాలనీ సిపిఎం పార్టీ శాఖ ఆది వారం సిపిఎం పార్టీ పూర్వ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోడీ పాలనలో దేశంలో నిరుద్యోగం, పేదరికం పెరిగిపోయిందని, తాము అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను మరచిందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. సీతారాం ఏచూరి దేశంలో ప్రతిపక్ష పార్టీలను ఏకతాటిపై తెచ్చి కేంద్రంలో నిరంకుశ బిజెపి ప్రభుత్వం పై ఒత్తిడి పెంచారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నందిగామ కార్యదర్శి కె. గోపాల్, సయ్యద్ ఖాసీం, జి. గోపినాయక్, బి లాజర్, మల్లయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, దాన, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి

సీతంపేట సెప్టెంబర్ 14(ఎల్లో సింగం)
భవిష్యత్ తరాలు భూమిపై మనుగడ సాగించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని పాలకొండ ఎఎంసి చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి అన్నారు. ఆదివారం చిన్న బగ్గ పంచాయతీ వద్ద స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు మొక్కలను ఎఎంసి చైర్మన్ సంధ్యారాణి పంపిణీ చేశారు. రోడ్డు కి ఇరువైపుల మొక్కను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ..పర్యావరణ సమతుల్యత లోపించడం వల్ల ప్రకృతిలో అతివృష్టి, అనావృష్టిలాంటి అనార్ధాలు లాంటివి సంభవిస్తున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, ఇంటి పరిసరాలలో కాలనీలలోని ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి సంరక్షించాలనికోరారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు పచ్చదనాన్ని పెంపొందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంఛార్జి బిడ్డిక ఫోన్ క్లస్టర్ ఇంఛార్జి ఉమా తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశం

విజయవాడ ఎల్లో సింగం

విలేకరుల సమావేశంలో జాతీయ అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు కుల గలన చేపట్టి బిసి జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేసినారు అదేవిధంగా బీసీలకు రక్షణ చట్టం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని ని. కోరినారు. కేంద్ర స్థాయిలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్రిక శాఖ ఏర్పాటు చేయాలని మహిళా బిల్లులలో బీసీ మహిళకు ప్రత్యేక సబ్కోట కల్పించాలని డిమాండ్ చేసినారు స్వసంత్రం లభించి 78 మహిళా బిల్లులలో బీసీ మహిళకు ప్రత్యేక సబ్కోట కల్పించాలని డిమాండ్ చేసినారు స్వసంత్రం లభించి 78 సంవత్సరాల దాటిన అప్పటికి బీసీలలో ఉన్న 95% బీసీ కులాలు ఇంతవరకు చట్ట సభల్లో ప్రవేశించలేదు. కనుక చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని కోరినారు ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నరసరావు ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి గారు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలమందరావు మరో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిఎస్సార్ యాదవ్ గారు అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు డివిటి పద్మావతి కృష్ణాజిల్లా అధ్యక్షులు నగేష్ గారు విజయవాడ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు. శీరం. కృష్ణాజిల్లా అధ్యక్షులు నగేష్ గారు విజయవాడ జాతీయ బీసీ సంక్షేమ .నాగమల్లేశ్వరరావు విజయవాడ నగర అధ్యక్షురాలు భక్తుల గీత యువజన సంఘం ఉపాధ్యక్షులు వారు నాగోల్ మీరా మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వర్రీ శ్రీదేవి గారు. కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి కూచిపూడి వాసు దేవరావు రాష్ట్ర యువజన కార్యదర్శి అమర్ లింగయ్య విజయవాడ నగర మహిళా ఉపాధ్యక్షురాలు నాగూర్ బి గారు రాణి గారు. తాగి రా గారు. గజ్జల కిరణ్ గారు. సోషల్ మీడియా.. ఇన్చార్జి భాస్కర్ రావు గారు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శిగా. గన్నమరానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ జొన్నలగడ్డ పవన్ కుమార్ గారిని. నియమించడం జరిగినది. అనంతరం మరియు. జరిగిన కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు అయిన డాక్టర్ లాకా



వెంగళరావు యాదవ్ గారిని.. దశాబ్దాలుగా వారి సేవలను గుర్తించి. విజయవాడ నగర అధ్యక్షులు. నగర మహిళా విభాగం. విభజన విభాగం వారు పెద్ద ఎత్తున గజమాలతో రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నరసరావు కలిసి పెద్ద ఎత్తున సన్మానించడం జరిగింది. అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు. జ్ఞాపకను అందజేసినారు. ఇట్లు.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి చంద్రమౌళి

## కొండ దొరల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీదరా రామ్మూర్తికి ఇందుకూరులో ఘన సన్మానం

దేవీపట్నం సెప్టెంబర్ 14 (ఎల్లో సింగం ప్రతినిధి):

అల్లూరి జిల్లా రంపచోడవరం దేవీపట్నం మండలం ఇందుకూరు కొండ దొరల సంఘం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో విశాఖ జిల్లా పాడేరు మండలానికి చెందిన ఆంధ్ర రాష్ట్ర కొండ దొరల సంఘం అధ్యక్షులు సీదరి రామమూర్తి డివిజనల్ కోఆపరేటివ్ అధికారిగా పదవీ విరమణ చేసిన సందర్భంగా తన తోటి తెగ అయినటువంటి కొండ దొరల సంఘం కుటుంబ సభ్యులు ఇందుకూరు గ్రామంలో ఘనంగా సన్మానించడం జరిగినది.సన్మానం అనంతరం రామమూర్తి మాట్లాడుతూ తన కొండ దొరల సంఘం అభ్యున్నతికి కృషి చేస్తానని కొండ దొరల సభ్యులకు ఎటువంటి అవసరం వచ్చిన తాను అన్ని విషయంలో ముందు ఉండి సహకరిస్తానని తెలిపారు. అదేవిధంగా తూర్పు, పశ్చిమ,అల్లూరి జిల్లాలకు సంఘమునకు కార్యవర్గ సభ్యులను నియమించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఇందుకూరు కొండ దొరల సంఘం సభ్యులు యలగాడ నాగేశ్వరరావు, దూసరి హరిబాబు, శత్రుచర్ల బలబద్రరాజు, శత్రుచర్ల జగన్, బండి చిన్న వెంకట్రావు,యరబండి



నాగేశ్వరరావు,ఎంప్లాయిస్ ఫెడరేషన్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ దూసరి దుర్గా,ఈరేటి రాంబాబు,యలగాడ అది నారాయణ,గొడ్డలి పెంట్టయ్య,ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మరియు యువతీ యువకులు మహిళలు పాల్గొన్నారు .

## మల్లమ్మచెరువు గండిని ఇరిగేషన్ శాఖ వెంటనే బాగు చెయ్యాలి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :-

బొబ్బిలి పురపాలక పరిధిలో గల మల్లంపేట గ్రామం పైభాగంలో ఉన్న మల్లమ్మచెరువు శనివారం సాయంత్రం గండి పడిందని దానిని వెంటనే ఇరిగేషన్ శాఖ అధికారులు మరమత్తులు చేయాలని చెరువు ఆయుకట్ట మల్లం పేట రైతులు పోల జగన్,పోల వెంకటర మణ, కర్రి అప్పారావు, పెంట అప్పలనాయుడు తదితర రైతులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వారు ఈ చెరువు గండి పడిన సమాచారాన్ని ఇరిగేషన్ అధికారుల కు, బొబ్బిలి మీడియా ప్రతినిధులకు తెలియజేశారు.మల్లంపేట గ్రామ పై భాగం నుంచి ఇరిగేషన్ కాలువ పరిధి లో,కొత్తచెరువు, తమ్మినాయుడు చెరు వు, మల్లమ్మ చెరువులు ఉన్నాయని తెలిపారు,శనివారం సాయంత్రం మల్ల మ్మచెరువు మధుములు,గట్టు చిదిలమై ఉన్నందున గండి పడిందని వారు తెలి యజేశారు.ఈ చెరువు కింద సుమారు 100 ఎకరాల ఆయుకట్ట భూములు కలిగి ఉన్నాయని చెప్పారు, ప్రస్తుతం వరిపంట పొట్ట దశలో ఉన్నందున ఈ చెరువు గండిని ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి వరి పంటకు సమృద్ధిగా నీరు అందే విధంగా చెరువు మరమత్తులు చేయాలని కోరారు.గండి పడిన విషయాన్ని తెలుసుకున్న ఆయకట్టు మల్లంపేట రైతులు వెంటనే ఇసుక బస్తాలతో తాత్కాలిక మరమత్తులు చేసినట్లు తెలిపారు. సంబంధిత ఇరి గేషన్ అధికారులు వెంటనే ఈ చెరువు యొక్క మధుములు నిర్మించి పాత పద్ధ తి మధుములు విధానం కాకుండా లేటెస్టు మధుములు నిర్మించి ఆయుకట్ట భూముల పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు...

## జనగణనలో కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు సీట్లు

- సాధన కోసం ఐక్య ఉద్యమాలు
- ఎమ్మెల్యేలకు వినతులు, అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు
- బీసీ సంఘాలు, రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం
- కులగణన చంద్రబాబు చేపట్టాలి: రామకృష్ణ, రఘువీరారెడ్డి



విజయవాడ, ఎల్లో సింగం

జనగణనలో సమగ్ర, శాస్త్రీయ కులగణన చేపట్టాలని, జనాభా ప్రాతిపదికన తెలంగాణ తరహాగా స్థానిక సంస్థల్లో బీసీలకు సీట్లు కేటాయించాలని బీసీ సంఘాలు, రాజకీయ పార్టీల రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ఎన్డీఏలో ప్రధాన భాగస్వామ్యంగా ఉన్న చంద్రబాబు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి వెనుకబడిన కులాల హక్కుల సాధన కోసం సమైక్యంగా రాష్ట్రస్థాయి ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చింది.విజయవాడ గాంధీనగర్ శ్రీరామా ఫంక్షన్ హాలులో బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలతో సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి రౌండ్‌టేబుల్ సమావేశం ఆదివారం జరిగింది. వివిధ బీసీ, కుల, చేతివృత్తులు, ప్రజా సంఘాలు, ఉద్యోగ, రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.జనగణనలో కులగణన ఉద్యమం ఉధృతం చేసే క్రమంలో జేఏసీల ఏర్పాటు, అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు వినతులు, జిల్లాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు, సదస్సులు, సభలు నిర్వహించాలని నిర్ణయించింది.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ, బీహార్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో జనగణన సందర్భంగా తిరిగి కులగణన చేపట్టనున్నట్లు అక్కడి ప్రభుత్వాలు వెల్లడిరచాయన్నారు. కేంద్రంలోని ఎన్డీఏలో ప్రధాన భాగస్వామ్యంగా ఉన్న చంద్రబాబు ప్రభుత్వం..ఒక వైపు తమ ప్రభుత్వం బీసీల ప్రభుత్వమంటూ జపం చేస్తూనే..మరోవైపు కులగణను చేపట్టడానికి ముందుకు రావడం లేదన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలను, సీఎంలను మనం చూసినప్పటికీ, ప్రస్తుత సీఎం చంద్రబాబు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలతో రాష్ట్రానికి, రిజర్వేషన్ వర్గాలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేసి, ప్రైవేట్‌కు ధారాదత్తం చేస్తే రిజర్వేషన్లు ఏవీ ఉండబోవనీ, అదే విధానాల్ని చంద్రబాబు అవలంభిస్తున్నారని ధ్వజమెత్తారు. విశాఖ ఉక్కు కర్మాగారం ద్వారా ఎంతో మంది ఎస్సీ,ఎస్టీ, బీసీలు ఉద్యోగాలు పొందారని, ఇప్పుడు దానిని ప్రైవేటీకరణ చేస్తే రిజర్వేషన్ వర్గాలు నష్టపోతారని తేల్చిచెప్పారు.కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యులు, మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే మూడు రాష్ట్రాల్లో జనగణనలో కులగణనకు ముందుకు వచ్చాయనీ చెప్పారు. చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన కులగణన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. జనరల్ కేటగిరీలో 10శాతం చొప్పున ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇచ్చినప్పటికీ..అవి కొంతమందికే దరిచేరుతున్నాయని అన్నారు. ప్రతి పేదవారికీ సమాన అవకాశాలు దక్కాలంటే..బీసీల కులగణన జరగాల్సిందేనని, ఎస్సీ, ఎస్టీలకూ కులగణన చేపట్టాలని నొక్కిచెప్పారు.బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కేశన శంకరరావు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా చట్టసభల్లో బీసీలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేలా ఎన్డీఏలో కీలకపాత్ర పోషిస్తున్న చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. ప్రముఖ వైద్యులు ఆలా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైద్య రంగలో యాజమాన్య కోటాలో రిజర్వేషన్ వర్గాలతో పాటు ఆసియాలోని పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు.

## భద్రాచలం డివిజన్ భూ సమస్యలకు భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీసులో ప్రజలు దరఖాస్తు చేసుకోవాలి.


### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున కొత్తగూడెం డివిజన్ భూ సమస్యలకు సంబంధించి కొత్తగూడెం ఆర్డిఓ ఆఫీస్ లో, మరియు భద్రాచలం డివిజన్ భూ సమస్యలు భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీసులో ప్రజలు తమ దరఖాస్తులు అందజేయాలని, వేరే ఇతర సమస్యలపై దరఖాస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఇన్ వర్డ్ సెక్షన్లో అందజేసి రసీదు పొందువచ్చని, వారు సంబంధిత అధికారులకు పంపిస్తారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. రేపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో ప్రజావాణి ఉండదని అని తెలిపారు.

# బాధితులకు అండగా సీఎం సహాయనిధి




చీరాల ఎల్లో సింగం

ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారి చొరవతో సీఎం సహాయ నిధి నుండి 120 మంది లబ్ధిదారులకు రూ 1,02,00,000/- పంపిణీ చేయడం జరిగింది. చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 120 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన రూ 1,02,00,000/- CMRF చెక్కులను లబ్ధిదారులకుఅందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి , చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపినాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 14 రద్దు చేసి జిందాల్ భాదితులకు భూములను తిరిగి ఇవ్వండి

- అమరావతి రైతులకు ఇస్తున్న ప్రాధాన్యత గిరిజన దళిత రైతులపై ఎందుకు ఉండదు
- ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ డిమాండ్




శృంగవరపుకోట, గోదావరి ప్రతినిధి

కంపెనీ పేరుతో భూములు తీసుకొని కంపెనీ కట్టకుండా సేకరించిన భూమిని తెగనమ్మడానికి సిద్ధపడ్డ నేపథ్యంలో పేదల నుంచి సేకరించిన భూములను తిరిగి ఆ భూములకే ఇచ్చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డిమాండ్ చేశారు,

ఆదివారం బొడ్డవరలో నిర్వాసితులతో చల్లా జగన్ మాట్లాడుతూ భూములు ఇచ్చిన నిర్వాసితులకు,తాటిపూడి రైతాంగానికి నష్టం చేసే జీవో నంబరు 14 ను వెంటనే రద్దు చేయాలని కోరారు బొడ్డవర- తాటిపూడి రోడ్డును ఆనుకొని ఉన్న విలువైన భూములను జిందాల్ పరిశ్రమ పేరుతో దళిత,గిరిజనులను మాయ చేసి సేకరించిన భూములను ఇండస్ట్రియల్ రియల్ ఎస్టేట్ చేసుకునేందుకు జీవో నంబరు 14 తెచ్చి , ప్లాట్లుగా చేసి అమ్ముకునేందుకు సిద్ధపడటం చూస్తుంటే ఉద్దేశపూర్వకంగా జిందాల్ యాజమాన్యం నిరుపేదల నుంచి భూమి లాగేసుకుందని చల్లా జగన్ అన్నారు, కంపెనీ కట్టి ఆ కంపెనీలో మీకు మంచి భవిష్యత్ కల్పించి,భూమి విలువకు సరి సమానమైన షేర్లు ఇస్తామని నమ్మించడమే కాకుండా పది రూపాయలు విలువ గల షేరుకు మూడు సంవత్సరాల్లో ?100 అవుతుందని రాతపూర్వకంగా రాసి ఇచ్చినా ఇప్పుడేమో అవేవీ పట్టించుకోక పోవడం సిగ్గుచేటు అన్నారు, భూమలిచ్చిన రైతులకు ఉద్యోగం లేక అటు ఉపాధి లేక ఒకతరమే నష్టపోవాల్సి వచ్చిందన్నారు న్యాయ సూత్రాలు ప్రకారం వారి భూమి వారికి వెంటనే అప్పగించాలని కోరారు ప్రభుత్వాలను పెద్దలను మచ్చిక చేసుకుని నిరాధారమైన పేదలను నట్టేట ముంచడం తగదన్నారు ప్రభుత్వాలను పెద్దలను మచ్చిక చేసుకుని నిరాధారమైన పేదలను నట్టేట ముంచడం తగదన్నారు జిందాలు భూములు చుట్టూ ఎన్నో అక్రమాలు జరిగాయి అన్నారు, దెప్పూరు బంధవలస గ్రామాలు ఆ గ్రామస్తులకు కూడా తెలియకుండా రిజిస్ట్రేషన్లు జరిగిపోయాయి అంటే జెండాల యాజమాన్యం ఎంత కుట్రపూర్తంగా వ్యవహరించిందో అర్థం చేసుకోవాలన్నారు, పిల్లలకు ట్రైనింగ్ అని తీసుకెళ్లి తల్లిదండ్రుల ఆధార్ కార్డు వయసుతో మీకు ఉద్యోగ టైమ్ అయిపోయింది అని చెప్పున్నారంటేనే కంపెనీ యాజమాన్యం చేస్తున్న కుట్రలు అర్థం చేసుకోవాలన్నారు కంపెనీ కట్ట నందున నిర్వాసితుల భూమి వారికి వెంటనే అప్పగించాలని జగన్ డిమాండ్ చేశారు , పేదల భూమి పేదలకు ఇచ్చేవరకు దీర్ఘ కాలిక పోరాటానికి సిద్ధపడతామని జగన్ హెచ్చరించారు

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత..



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి నియోజకవర్గంలో కొందరు ప్రజ లు ఆరోగ్య సమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే బేబినాయన ఆదివారం సీఎం సహాయనిధి చెక్కుల ను బొబ్బిలి కోటలో లబ్దిదారులకు అందజేశారు.తెర్లాం మండలం ఉద్ద వోలు గ్రామానికి చెందిన మరడాన చిన్నమ్మి కి రూ. 2,70,000 లు, ఉద్ద వోలు గ్రామానికి చెందిన బత్తుల రామా రావు కు రూ.30,000 ల చెక్కులను లబ్ధిదారులు అందజేశారు.ఈ కార్యక్ర మంలో ఆ గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు...

## జాతీయ మహిళా సాధికారత సమావేశం





బొబ్బిలి, ఎల్లో సింగం ప్రతినిధి:-

తిరుపతిలో రెండు రోజుల పాటు 14,15వ తేదీలలో జరుగుతున్న మహిళా సాధికారతపై పార్లమెంటరీ కమిటీల మొదటి జాతీయ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా,ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతలకాయల అయ్యన్న పాత్రుడు,డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు పాల్గొన్నారన్నారు.లోకసభ స్పీకర్ ఓం బిర్లా ఈరోజు ఆంధ్రప్రదేశ్ తిరుపతి నగరంలో మహిళ సాధికారతపై పార్లమెంటరీ,శాసనసభ కమిటీపై రెండు రోజుల జాతీయ సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అన్ని రాష్ట్రాల మహిళా ఎంపీలు,ఎమ్మెల్యేలు పాల్గొన్నరన్నారు.

## విక్కుర్తి శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోతి నగర్ వాసులు



హైదరాబాద్: ఎల్లో సింగం న్యూస్

ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు, విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ చైర్మన్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావుకు హైదరాబాదులోని మోతి నగర్ వాసులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.భాగ్యనగరంలోని S.R నగర్ ( మోతి నగర్ ) కు చెందిన బడే విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం విక్కుర్తి శ్రీనివాస్ ను ఫిలింనగర్ లోని విక్కుర్తి స్వగృహంలో మర్యాద పూర్వకంగా పలువురు కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా పలువురు యువకులు శ్రీనివాస్ కు పూలబోకేలతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.వి.వి.ఆర్ ఫౌండేషన్ ద్వారా కులాలు, మతాలు, ప్రాంతీయ బేధాలు లేకుండా సాయం పొందిన పలువురు యువకులు పలు సందర్భాల్లో వైద్యం, విద్య, ఉపాధి విషయంలో పొందిన సహాయాన్ని ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకొని, శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంతోమంది దివిసీమ వాసులకు నిష్పక్షపాతంగా, ఎటువంటి లాభం ఆశించకుండా ఎన్నో విధాలుగా తోడ్పాటునందిస్తున్న శ్రీనివాస్ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన సమయంలో విక్కుర్తి శ్రీనివాస్ కు అండగా ఉంటామని ఈ సందర్భంగా యువత శ్రీనివాస్ కు భరోసానిచ్చారు.

# డిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఘనంగా బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యక్రమం



**తిరుపతి రూరల్ మండలం సెప్టెంబర్ 14(ఎల్లో సింగం)**

చిగురువాడ పంచాయతీలోని డిల్లీ పబ్లిక్ స్కూల్ లో ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ పాఠశాల యాజమాన్యాలు వారి ఆధ్వర్యంలో ఘనంగా బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యక్రమం.రాయలసీమ ప్రాంతం పరిధిలోని అన్ని ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ పాఠశాల యాజమాన్యాలు కలిసి బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్ .అతిథులకు ఘన స్వాగతం పలికిన ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ పాఠశాల యాజమాన్యాలు, డిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం.సుమారు 600 మంది ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించిన ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ పాఠశాల యాజమాన్య సంఘం .ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ పాఠశాల యాజమాన్య సంఘాలు ఎమ్మెల్యే పులివర్తి నాని , ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, ఎమ్మెల్యే మురళీ మోహన్ సత్కరించడం జరిగింది.ఉత్తమ టీచర్ గా అవార్డు పొందిన టీచర్లకు మెమెంట్లను ప్రధానం చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని.స్కూల్ విద్యార్థులకు నూతన పరిజ్ఞానం తో కూడిన విద్యను అందించే విధంగా స్కూల్ యాజమాన్యాలు ముందుకు వెళ్ళాలని తెలిపిన ఎమ్మెల్యే విద్య శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థలో మెరుగైన మార్పులు తీసుకువచ్చారు.ప్రైవేట్ పాఠశాలలు సమానంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందించే విధంగా ముందుకు వెళ్తున్న విద్య శాఖ మంత్రి నారా లోకేష్ అని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న

## లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్య సభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్





**తిరుమల, సెప్టెంబర్ 14(ఎల్లో సింగం)**

లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ లు ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.ఆలయం వద్దకు చేరుకున్న స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ లకు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.వీరు ముందుగా ధ్వజస్తంభానికి నమస్కరించి ఆ తరువాత మూలమూర్తి దర్శనం చేసుకున్నారు. దర్శనానంతరం రంగనాయక మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్, అదనపు ఈవో కలిసి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్ర పటం అందించారు.ఈ కార్యక్రమంలో ఏపీ శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ శ్రీ రఘురామ కృష్ణంరాజు, రాజ్యసభ ఎంపీ శ్రీమతి సుధా నారాయణమూర్తి పాల్గొన్నారు.

# వ్యవసాయ పోలంలో ప్రమాదకరంగా వంగిన విద్యుత్ స్తంభం

**-పట్టించుకొని అధికారులు**

**-విద్యుత్ శాఖఅధికారులనిర్లక్ష్యం**

**-గిరిజన రైతులు భయాందోళన కు గురివుతున్నారు**



**సీతంపేట సెప్టెంబర్ 14(ఎల్లో సింగం)**

విద్యుత్ స్తంభం తో పాటు వైర్లుకిందికి వేలాడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గిరిజన రైతులు భయాందోళన గురవుతున్నారు .పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం నాయకమ్మగూడ పంచాయతీ గడిగుజ్జి గ్రామంలో వ్యవసాయపొలంలో గత కొన్ని నెలల నుంచి విద్యుత్ స్తంభంవంగిపోయి ప్రమాదకరంగా మారింద ని గిరిజన రైతులు తెలిపారు. అకాలవర్షాలు, ఈదురు గాలులతో స్తంభం కూలిపోతే పెద్ద ప్రమాదమే జరుగు తుందని ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ స్తంభాలు వంగిపోయినవి ద్యుత్ అధికారులు పట్టించుకోవటంలేదు. ప్రమా దాలు జరిగితే ఎవరూ బాధ్యులని గిరిజన రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికై నాఅధికారులు గిరిజన రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికై నాఅధికారులు స్పందించి వంగిపోయిన విద్యుత్ స్తంభాలన ుసరిచేయాలని వైర్లుకిందిక ి ఉండడంతో రైతులు అటువైపు పోవడానికి భయపడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి వంగిన విద్యుత్ స్తంభాన్నిసరిచేసి కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లనుమరమ్మతు చేసి ప్రమాదాలు జరగక ముందేమరమ్మతులు చేపట్టాలని గిరిజన రైతులు పేర్కొంటున్నారు.విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా ఈదుస్థితి నెలకొందని రైతులు ఆరోపిస్తున్నారు.

# సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర

**పార్వతీపురం, ఎల్లో సింగం ప్రతినిధి:**

సీతానగరం మండలం కె. వెంకటాపురం గ్రామానికి చెందిన బుడితి సింహాచలం కుటుంబ సభ్యులకు రూ.95,837 విలువ చేసే సీఎం సహాయనిధి చెక్కును పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆదివారం అందజేశారు. పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. బాధితులకు సీఎం సహాయ నిధి కింద ఆర్థిక సహాయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు అందజేస్తున్నారన్నారు.



# యాచకులు, అనధికారిక వ్యాపారులు తిరుమల నుండి తరలింపు



**తిరుమల, సెప్టెంబర్ 14 (ఎల్లో సింగం)**

శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భద్రతను దృష్టిలో ఉంచుకుని యాచకులు, అనధికార వ్యాపారులను తిరుమల నుండి తరలిచేందుకు టిటిడి ముఖ్య నిఘా మరియు భద్రతాధికారి మురళీకృష్ణ మరియు తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, టీటీడీ విజిలెన్స్, హెల్త్ %ಊ% శానిటేషన్ మరియు తిరుమల పోలీసులసంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.కళ్యాణకట్ట, ఎస్వీ షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో ఉన్న 82 మంది యాచకులు, అనధికార వ్యాపారులను గుర్తించి కిందకు పంపించారు. అనుమానితుల వేలిముద్రలు కూడా పరిశీలించారు.స్థానిక హెూటళ్లు, టీ దుకాణాలు, చిల్లర దుకాణాల యజమానులు, తిరుమలలో పని ముగించిన తర్వాత, తమ వద్ద పనిచేసే వారికి తగిన వసతిని తిరుపతిలో కల్పించాలని పోలీసులు సూచించారు. గత నెలలో కూడా ఇలాంటి డ్రైవ్‌లో 75 మందిని తరలించగా, ఇకపై కూడా నిరంతరం ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు, టీటీడీ విజిలెన్స్, హెల్త్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారత జాతీయసధస్సుకు విచ్చేసిన ప్రముఖులు



**తిరుపతి సెప్టెంబర్ 14(ఎల్లో సింగం)**

మహిళ సాధికారత జాతీయ సదస్సు విచ్చేసిన ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలసి పాల్గొన్న పులివర్తి సుధా రెడ్డి.సదస్సుకు విచ్చేసిన ప్రతి ఒక్క ఎంపీని, మంత్రులను, ఎమ్మెల్యేలను ఆప్యాయంగా పలకరించిన పులివర్తి సుధా రెడ్డి. అనంతరం పులివర్తి సుధా రెడ్డి కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

పేదల కోసం సీఎం సహాయనిధి

# రూ.1.20 కోట్ల చెక్కుల పంపిణీ చేసిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



**వినుకొండఎల్లో సింగం)**

వినుకొండపట్టణంలోని చీఫ్ విప్ కార్యాలయంలో ఆదివారం ఒకే రోజు 1 కోటి 20 లక్షల 68 వేల 518 రూపాయల సీఎం సహాయనిది చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు గారు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో భరోసాగా నిలుస్తుందని నియోజవర్గంలో ఇప్పటికి వేలాదిమంది పేద కుటుంబాలను సీఎం సహాయ నిధి ఆదుకుందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నియోజకవర్గంలో 204 మంది లబ్ధిదారులకు 1,20,68,518 నిధులు మంజూరై ఆదుకోవడం సంతోషకరమన్నాను. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు గారు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్ గారు, నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు పాల్గొన్నారు.

# వాస్తవాలను మర్చిపోయి మాయ మాటలు మాట్లాడొద్దు

## వైసీపీ నేతలపై మండిపడ్డ టీడీపీ నాయకుడు కాసర్ల లక్ష్మీనారాయణ

- నందిగామ ప్రజలను మభ్యపెట్టే దుష్ప్రయత్నాలు తిప్పికొట్టిన టీడీపీ
- 100 పడకల ఆసుపత్రి గురించి అసత్య ప్రచారాలు నిందనీయమైనవి
- కేంద్రీయ విశ్వవిద్యాలయం పేరుతో రూ.70 లక్షల మున్సిపల్ నిధుల దుర్వినియోగం
- వాస్తవాలు చెప్పే ధైర్యం ఉంటే ప్రజల ముందుకు రావాలని సవాల్
- తంగిరాల సౌమ్య నేతృత్వంలో అభివృద్ధి పునర్వ్యాఖ్య
- నిజమైన సేవలే ప్రజలకు గుర్తుంటాయని హెచ్చరిక



నందిగామ ఎల్లో సింగం

నియేజకవర్గంలో వైఎస్సార్ పార్టీ అవినీతి అక్రమాల మాయ మాటలు మభ్యపెట్టే మాటల ముటాకోరుల మాటలు ఎన్ని చెప్పినా నమ్మే స్థితిలో నందిగామ నియేజకవర్గ ప్రజలు లేరు ముందు అది తెలుసుకొని వ్యవహరిస్తే మంచిది.వివరాల్లోకి వెళితే లేని 100 పడకల ఆసుపత్రి ఉన్నట్లు, ఎక్కడో కొనుగోలు చేయని ఎవరో భూమి లో శంకుస్థాపన చేసిన మీ నాయకుల భవితవ్యం ఏమిటో నందిగామ ప్రజలు గమనిస్తున్నారు. లేని కేంద్రీయ విశ్వవిద్యాలయం వంకతో నందిగామ మున్సిపాలిటీ నిధులు కాజేయుటకు మీ నాయకుల కపట వేశాలు నందిగామ ప్రజలు గమనిస్తున్నారు. ఇప్పటికైనా దమ్ము ధైర్యం ఉంటే లేని కేంద్రీయ విశ్వవిద్యాలయం గురించి,100 నందిగామ మున్సిపాలిటీ నిధులు కాజేయుటకు మీ నాయకుల కపట వేశాలు నందిగామ ప్రజలు గమనిస్తున్నారు. ఇప్పటికైనా దమ్ము ధైర్యం ఉంటే లేని కేంద్రీయ విశ్వవిద్యాలయంపడకల ఆసుపత్రి గురించి ప్రజా క్షేత్రంలోకి వచ్చి మాట్లాడండి. ఇప్పటికీ నేను ఒకటే చెబుతున్నాను 100 పడకల ఆసుపత్రికి భూములు కొనుగోలు చేసినట్లు చెబున్న భూముల రికార్డులను పరిశీలించండి మీ అభూత కల్పనలకు నిలువెత్తు నిదర్శనం లేని కేంద్రీయ విశ్వవిద్యాలయం వంకతో మున్సిపాలిటీ నిధులు కాజేయుటకు పన్నిన కుట్ర ఏకంగా 70 లక్షలు కమ్యూనిటీ పాలిటెక్నిక్ భవన రిపేర్లు తూతూ మంత్రంగా 15 లక్షలు నుండి 20 లక్షలు ఖర్చు చేసి ఉపయేగం లేని పనులు చేసిన మీ అవినీతి అక్రమాల ను నందిగామ ప్రజలు గమనిస్తున్నారు. అభివృద్ధి పనులు చేపట్టాలంటే మా నియోజకవర్గ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో కేవలం 15 నెలల కాలంలోనే శంకుస్థాపన చేసి సంవత్సరంన్నర వ్యవధిలోనే ఈ వంద పడకల ఆసుపత్రిని నందిగామ నియోజకవర్గ ప్రజానీకానికి అంకితం చేయడానికి మా శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కృషి చేస్తున్నారు.

# స్త్రీ శక్తితో సాధికారతకు సరికొత్త ఉత్తేజం..

-పథకం భేష్ అంటూ ఆనందం, సంతృప్తి వ్యక్తం చేస్తున్న మహిళామణులు

-లబ్ధిదారులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, ఎల్లో సింగం

స్వాతంత్ర్య దినోత్సవం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా అమలవుతోందని.. స్త్రీ శక్తితో మహిళా సాధికారతకు సరికొత్త ఉత్తేజం వచ్చిందని, లబ్ధిదారులు ఆనందంతో చెబుతున్న మాటలే ఇందుకు నిదర్శనమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆదివారం కలెక్టర్ లక్ష్మీశ విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌ను సందర్శించి వివిధ మార్గాల్లో వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న బస్సుల్లోని మహిళా ప్రయాణికులతో మాట్లాడారు. మీరు ఎక్కడికి వెళ్తున్నారు.. పథకం ఎలా ఉంది.. ఏమైనా సమస్యలున్నాయా.. మిమ్మల్ని ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా? అంటూ మాట కలిపారు. విద్యార్థులతోనూ ముచ్చటించారు. పథకం చాలా బాగుందని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేవంటూ ముఖంపై చిరునవ్వుతో బదులిచ్చారు. ఏవైనా ఇబ్బందులుంటే 1100 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్ చేసి చెప్పొచ్చని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విద్య, ఉద్యోగం, ఉపాధి, ఇతర అవకాశాలకోసం ఆర్థిక భారం లేకుండా బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తూ సాధికారతతో సరికొత్త మైలురాళ్లను చేరుకుంటున్నారన్నారు. విద్య అనేది మనిషి జీవితానికి వెలుగునిస్తుందని.. బాలికా విద్యను కూడా ప్రోత్సహించేందుకు ఈ పథకం దోహదం చేస్తోందన్నారు. ప్రయాణ ఖర్చుల ఊసే లేకుండా తమ పనులను చక్కదిద్దుకుంటూ ఆర్థిక ప్రగతిలో భాగస్వాములవుతున్నారని.. ఇంత మంచి పథకం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# భద్రత, పరిశుభ్రతలో రాజీపడే ప్రసక్తే లేదు

- ఆహార భద్రతా ప్రమాణాలు పక్కాగా పాటించాల్సిందే
- సూచిక బోర్డులు సరైన విధంగా ఏర్పాటు చేయాలి
-ప్రతి స్టాల్ తప్పనిసరిగా ధరల పట్టికలను ప్రదర్శించాలి
- ప్రయాణికుల ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించాలి
- పంటిడ్ నెహ్రూ బస్టాండ్‌లో కలెక్టర్ లక్ష్మీశ ఆకస్మిక తనిఖీలు




విజయవాడ, ఎల్లో సింగం

ప్రయాణికుల భద్రత, బస్టాండు పరిశుభ్రతలో రాజీపడే ప్రసక్తే లేదని.. ఆహార పదార్థాల విక్రయశాలలు కచ్చితంగా ఆహార భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందేనని.. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. ఆదివారం కలెక్టర్ లక్ష్మీశ విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్లాట్‌ఫాంలతో పాటు తాగునీటి పాయింట్లు, మరుగుదొడ్ల పరిసరాలను పరిశీలించారు. ఏ సమయంలోనైనా అపరిశుభ్రత అనే మాట వినిపించకూడదని.. ప్రయాణికుల ఆహార భద్రతకు భరోసాకల్పించేలా పరిశుభ్రతా చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో పక్కా ప్రణాళికలతో నిరంతర పర్యవేక్షణతో ప్రయాణికులు సంతృప్తి చెందేలా సౌకర్యాలతో సేవలందించాలన్నారు. ప్రాంగణంలోని దుకాణాలు, స్టాళ్లు తప్పనిసరిగా ధరల పట్టికలను ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రయాణికులకు చాలా సులభంగా అర్థమయ్యేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పాత డస్ట్ బిన్ల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని.. ఈగలు, దోమలు లేకుండా యాంటీ లార్వాల్ చర్యలు, పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బంది నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి అని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.

# మహిళల ఆరోగ్యం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాయి

-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ మాచర్ల సుహాసిని



విజయవాడ,ఎల్లో సింగం

మహిళల ఆరోగ్యవంతంగా ఉంటేనే సమాజం బాగుంటుందని మహిళల ఆరోగ్యం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాయి అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ మాచర్ల సుహాసిని తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పుట్టిన ఆడ శిశువు మొదలు మహిళలందరి ఆరోగ్యం సంరక్షణకు కేంద్రం ప్రత్యేక పథకాన్నిఅమలు చేస్తుందన్నారు ఈనెల 17వ తేదీన, ఇండోర్లో దేశ ప్రధాని మోడీ "స్వస్థనారి శసక్త పరివార్ అభియాన్" అనే పథకాన్ని ప్రారంభిస్తానన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోనూ అదే రోజు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుంది అన్నారు. ఇందులో భాగంగా 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా క్యాంపులు ద్వారా మహిళల ఆరోగ్య సమస్యలపై స్పెషలిస్ట్ డాక్టర్ తో పరీక్షల నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది అందరూ పాల్గొంటారని తెలియజేశారు."పిల్లలకు బలమైన భవిష్యత్తు శ్రీ శక్తి" అని "కుటుంబానికి సంతోషం ఆరోగ్యం అవగాహన సమాజ అభివృద్ధి" అని పలు కార్యక్రమాలను నిర్వహిస్తామని,ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని గ్రామీణ పట్టణ ఆరోగ్యంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, ఉప కేంద్రాలు, ప్రభుత్వ సరోజన ఆస్పత్రులలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యాలను వివరిస్తూ మహిళకు ఆరోగ్యం పై అవగాహన కల్పించడం, సమయానుకూల వైద్య సేవలు, అందించటం పోషకాహారం ప్రోత్సహించడం, కుటుంబాలను శక్తివంతం చేయడం, "లక్ష్యం" అన్నారు.ప్రత్యేక వైద్య శిబిరాల యొక్క సేవలను వివరిస్తూ మహిళల్లో గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సరు, గర్భస కాన్సర్ పరీక్షలు, రక్తహీనత గురించి చికిత్స, కిషోర్ బాలికలు హిమోగ్లోబిన్ పరీక్షలు, గర్భిణీలకు పోషకాహారం జాగ్రత్తల పై కౌన్సిలింగ్, ఎన్సిడి కార్డుల పంపిణీ,పిల్లల్లో సికిల్ సెల్‌రక్తహీనత గురించి చికిత్స, కిషోర్ బాలికలు హిమోగ్లోబిన్ పరీక్షలు, గర్భిణీలకు పోషకాహారం జాగ్రత్తల పై కౌన్సిలింగ్, ఎన్సిడి కార్డుల పంపిణీ,పిల్లల్లో సికిల్ సెల్ అనీమియా పరీక్షలు, గర్భిణీలు, పిల్లలకు టీకాలు, బహిష్టు పరిశుభ్రత పై అవగాహన, రక్తదాన శిబిరాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు పంపిణీ చేయడం, మున్నగు కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమాలు అన్నింటిని మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజు, మున్సిపల్, డిఆర్డిఏ, వంటి శాఖలు సమన్వయంతో కూడా నడిపిస్తామని, బృహత్తరంగా ఈ కార్యక్రమం చేపడతామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ మాచర్ల సుహాసిని తెలియజేశారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex,
Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in